


నిష్పక్షపాతం కర్తవ్యం నిరంతరం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 03-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 86 రూ॥ 6.00





# మహిళ పాలనలోనే మహిళలకు రక్షణ కరువు



## తృణమూల్ పాలనలో పశ్చిమబెంగాల్‌లో పెద్ద సంఖ్యలో మహిళలు అదృశ్యం










టార్చ్ బేరర్‌లుగా మహిళలు



- కనీసం కేసులు నమోదు చేసి విచారణ జరిపిన కేసులు చాలా తక్కువ
- వీటిపై విచారణ జరుపుతున్న సువేందు ప్రభుత్వం
- దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడులో మిస్సింగ్ కేసులు తక్కువ
- ఈశాన్య రాష్ట్రాలు మహిళల భద్రత విషయంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శం
- మాతృస్వామ్యమే ప్రధాన కారణం
- కొత్తవారిపై మహిళా సంఘాల గట్టి నిఘా

## నాగాలాండ్, లక్షద్వీప్, అరుణాచల్ ప్రదేశ్‌లు మహిళలకు సురక్షిత ప్రాంతాలు







మానవ అక్రమ రవాణా

### తెలంగాణలో ఆపరేషన్ ముస్కాన్




పోలీసులు చేసే రక్షణ | కుటుంబాలకు అప్పగింత | ముఖాల్లో తిరిగి నవ్వులు

### ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ



తెలంగాణ పోలీసుల ఆధునిక సాంకేతికత

### తెలుగు రాష్ట్రాల్లో చర్యలు

- ఆపరేషన్ ముస్కాన్ ప్రత్యేక బృందాలు
- యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్
- ట్రాక్ చైల్డ్ పోర్టల్ చైల్డ్ లైన్ 1098
- అవగాహన కార్యక్రమాలు
- మహిళ భద్రతపై నిరంతర నిఘా

### పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతం




### దేశంలో మహిళల మిస్సింగ్ కేసులు

| | |
|---|---|
| 1 | పశ్చిమ బెంగాల్ -13,278+ |
| 2 | మధ్యప్రదేశ్- 12,887+ |
| 3 | మహారాష్ట్ర -11,000+ |
| 4 | ఒడిశా -8,700+ |
| 5 | గుజరాత్ -7,500+ |
| 6 | తెలంగాణ - 9,000 -10,000 |
| 7 | ఆంధ్రప్రదేశ్ -7,000-8,000 |




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


హైదరాబాద్, నేటిధాత్రి:

పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ (తఅణమూల్ కాంగ్రెస్–టీఎంసీ) పాలనలో మహిళలు, బాలికల కిడ్నాప్‌లు, అదఅశ్యమైన కేసులకు సంబంధించిన అంశం రాజకీయంగా, సామాజికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) గణాంకాల ప్రకారం, దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు కిడ్నాప్ కేసుల్లో అగ్రస్థానంలో వున్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ఒకటిగా నమోదు కావడం గమనార్హం. అదృశ్యమవుతున్న వారిలో దా దాపు 87% నుండి 98.6% వరకు బాలికలే ఉండటం ఈ సంఘటనల ప్రమాద తీవ్రతను వెల్లడిస్తోంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అందించిన ఎన్సీఆర్బీ డేటా ప్రకారం, 2019 నుండి 2021 మధ్య కాలంలో పశ్చిమ బెంగాల్లో దాదాపు 1,56,905 మంది మహిళలు, 36,606 మంది బాలికలు అదఅశ్యమయ్యారు. ఈ జాబితాలో దేశంలోనే మధ్యప్రదేశ్ తర్వాత బెంగాల్ రెండో స్థానంలో ఉంది. 2023 ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం, దేశంలోనే అత్యధికంగా మైనర్ పిల్లలు (ముఖ్యంగా బాలికలు) అదఅశ్యమైన కేసులలో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో నిలిచింది.ఆ ఏడాది 2023 లో దేశవ్యాప్తంగా అదఅశ్యమైన మైనర్లలో ఎక్కువ శాతం బాలికలే ఉన్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కిడ్నాప్ లేదా అదఅశ్యమై, ఇప్పటికీ పోలీసులకు కూడా ఆచూకీ లభించని చిన్నారుల సంఖ్య కూడా బెంగాల్లోనే అత్యధికంగా (దాదాపు 6,994 మంది) ఉంది.పశ్చిమ బెంగాల్ పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ ఇతర ఈశాన్య రాష్ట్రాల సరిహద్దులకు దగ్గరగా ఉండటం వల్ల ఇక్కడ మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్ బలంగా ఉందని నివేదికలు చెబుతున్నాయి.కిడ్నాప్ కు గురవుతున్న వారిలో దాదాపు 98.6% మంది బాలికలే కావడం సమస్య తీవ్రతను వెల్లడిస్తోంది. బెంగాల్లో మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి నమోదవుతున్న కేసుల్లో నిందితులకు శిక్షలు పడే రేటు అత్యంత ఘోరంగా ఉంది. ది వైర్ నివేదిక ప్రకారం, 2017 నుండి 2023 మధ్య కాలంలో మహిళలపై జరిగిన నేరాల్లో శిక్షల రేటు సగటున కేవలం 5% మాత్రమే ఉంది. 2023లో ఇది మరింత క్షీణించి 3.7% కి పడిపోయింది, దీనివల్ల దేశంలోనే అత్యల్ప శిక్షల రేటు కలిగిన రాష్ట్రాల్లో బెంగాల్ రెండో స్థానంలో నిలిచింది. కేసుల విచారణ సరిగ్గా జరగకపోవడం, రాజకీయ జోక్యం, పోలీసు యంత్రాంగం వైఫల్యాలు దీనికి ప్రధాన కారణాలని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తల అండదండలతోనే మహిళలపై అత్యాచారాలు, కిడ్నాప్లు మరియు అక్రమ రవాణా జరుగుతు న్నాయని బీజేపీ ఆరోపిస్తోంది (ఉదాహరణకు సందేశ్ఖాలీ ఘటన మరియు ఆర్.జి. కర్ మెడికల్ కాలేజ్ ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం సఅష్టించాయి).

### ఏడాదికాలంలో 90వేల మంది అదృశ్యం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి, బీజేపీ వెల్లడించిన వివరాల ప్రకారం, తఅణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) హయాంలో కేవలం ఒకే ఒక్క సంవత్సరంలో దాదాపు 90,000 మంది బాలికలు, మహిళలు అదఅశ్యమయ్యారు. సోషల్ మీడియా (ముఖ్యంగా ఫేస్‌బుక్) ద్వారా పరిచయాల ఉచ్చులో పడి భారీ సంఖ్యలో బాలికలు అదఅశ్యమైనట్లు నివేదికలు పేర్కొంటున్నా యి.అధికార పార్టీ అండదండలు లేకుండా ఇంత పెద్ద క్రైమ్ జరగదని ఆయన ఆరోపించారు.

ఈ నేపథ్యంలో సువేందు అధికారి నేతఅత్వంలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ అంశంపై కఠిన చర్యలు చేపట్టారు. గత టీఎంసీ పాలనలో మహిళలపై జరిగినఅఘాయిత్యాలు, అదఅశ్యాలపై దర్యాప్తుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశారు.రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ సమాప్తి ఛటర్జీ నేతఅత్వంలో ఈ విచారణ కమిటీ పని చేస్తోంది. మహిళలపై నేరాలు, అవినీతి కేసులను వేగంగా దర్యాప్తు చేసేందుకు రాష్ట్రంలో సీబీఐకి జనరల్ కన్సెంట్ (సాధారణ అనుమతి) ని పునరుద్ధరించారు.ఈ భారీ అదఅశ్యాల వెనుక మానవ అక్రమ రవాణా మాఫియా ప్రమేయం ఉందనే కోణంలో ప్రస్తుతం విచారణ జరుగుతోంది.

### చాలా రాష్ట్రాల్లో కొనసాగుతున్న మిస్సింగ్ కేసులు

ఇక దేశవ్యాప్తంగా పరిశీలిస్తే బాలికలు మరియు మహిళలు అదఅశ్యమయ్యే సమస్య కేవలం ఒకే రాష్ట్రానికి పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తీవ్రంగా ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) అధికారిక గణాంకాల ప్రకారం, అత్యధిక సంఖ్యలో బాలికలు, మహిళల మిస్సింగ్ కేసులు నమోదవుతున్న ప్రధాన రాష్ట్రాల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాలున్నాయి. 18 ఏళ్లలోపు బాలికలు మిస్ అవుతున్న కేసుల్లో మధ్యప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో పశ్చిమ బెంగాల్ రెండో స్థానంలో ఉంది. (అయితే కొన్ని నిర్దిష్ట సంవత్సరాల లో, ఉదాహరణకు 2021లో కేవలం మైనర్ బాలికల మిస్సింగ్ సంఖ్యను మాత్రమే పరిగణిస్తే బెంగాల్లో అత్యధికంగా 13,278 కేసులు నమోదయ్యా యి). మ రొక వైపు, 18 ఏళ్లు పైబడిన మహిళలు మరియు మైనర్ బాలికల కేసులను మొత్తంగా కలిపి చూస్తే, దేశంలోనే అత్యధిక కేసులతో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి. దేశ రాజధాని దిల్లీ లో కూడా మిస్సింగ్లు కొనసాగు తూనే వున్నాయి.

### తెలుగు రాష్ట్రాల్లో

ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే దేశం మొత్తంమీద తెలంగాణ ఈ మిస్సింగ్ కేసుల్లో ఏడో స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 12వ స్థానంలో వుండటం గమనార్హం. తెలంగాణలో ఏటా ప్రతి సంవత్సరం సగటున 9,000 నుండి 10,000 కి పైగా మహిళలు, బాలికల మిస్సింగ్ కేసు లు నమోదవుతున్నాయి. తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టిన టెక్నాలజీ (ఫేషియల్ రికగ్నిషన్) మరియు 'ఆపరేషన్ ముస్కాన్' ద్వారా తప్పిపోయిన పిల్లలను తిరిగి గుర్తించడంలో రికవరీ రేటు మెరుగ్గా ఉంది. ఆంధ్రప్రదేశ్లో ప్రతి సంవత్సరం సగటున 7,000 నుండి 8,000 వరకు మహిళలు, బాలికలు అదఅశ్యమవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి ప్రధాన నగరాలు మరియు సరిహద్దు జిల్లాల నుండి మిస్సింగ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల పోలీసులు తప్పిపోయిన వారిని వెతకడానికి కేంద్ర ప్రభుత్వ ట్రాక్ చైల్డ్ పోర్టల్ ను మరియు స్థానిక యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లను (ఏహెచ్టీయూ) ఉపయోగిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లలో ఏటా జనవరి, జూలై నెలల్లో ఆపరేషన్ ముస్కాన్ పేరుతో ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తారు. నిజానికి ఈ ఆపరేషన్ ముస్కాన్ లేదా ఆపరేషన్ స్మైల్ అనేది తప్పిపోయిన, అనాథలుగా మారిన మరియు బాలకార్మికులుగా మారుతున్న పిల్లలను రక్షించి, వారి ముఖాల్లో తిరిగి నవ్వులు పూయించడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలతో దేశవ్యాప్తంగా అమలవుతున్న ఒక ప్రతిష్టాత్మక ప్రత్యేక డ్రైవ్. పోలీస్ శాఖతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, స్వచ్ఛంద సంస్థలు , చైల్డ్ లైన్ (1098) సిబ్బంది కలిసి ఉమ్మడి బఅందాలుగా ఏర్పడి ఈ తనిఖీలు చేపడతా రు. తప్పిపోయిన పిల్లల గుర్తింపు ప్రక్రియలో తెలుగు రాష్ట్రాల పోలీసులు దేశంలోనే అత్యుత్తమ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. తెలంగాణ పోలీస్ వాడుతున్న 'దర్పణ్' ' లేదా ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ ద్వారా రక్షించిన పిల్లల ముఖాలను, దేశవ్యాప్తంగా తప్పిపోయిన పిల్లల డేటాబేస్ ఫోటోలతో పోల్చి చూస్తారు. దీనివల్ల ఏళ్ల క్రితం తప్పిపోయిన పిల్లల ఆచూకీ కూడా క్షణాల్లో దొరుకుతోంది. ఆధార్ కార్డ్ డేటాబేస్ సాయంతో పిల్లల అసలు ఊరు, తల్లిదండ్రుల వివరాలను సేకరిస్తారు. రక్షించిన పిల్లలకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మానసిక నిపుణులతో కౌన్సి లింగ్ ఇప్పిస్తారు. పిల్లల తల్లిదండ్రుల సమాచారం సేకరించి వారిని సురక్షితంగా కుటుంబ స భ్యులకు అప్పగిస్తారు. తల్లిదండ్రుల ఆచూకీ లభించని పిల్లలను లేదా అనాథలను ప్రభుత్వ బాలల వసతి గఅహాల్లో చేర్చి, వారికి ఉచిత వసతి మరియు చదువు చెప్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది.

### తమిళనాడులో తక్కువ

ఇక దక్షిణ భారతదేశంలోని పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడు లో మహిళలు,


మిగతా 12వ పేజీలో





"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు ముందుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 03-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 86 రూ॥ 6.00


# ఆ రెండు, డెబ్భైకి సమానం..

# ఎవరు గెలిస్తే వారిదే అధికారం!!




ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి.


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రర్ రావ్
9063524136, 9908658888




## రాజకీయాలలో రెండు రెళ్ల నాలుగు కాదు..ఆరు!



- ఏ లెక్కలు ఎలా వున్నా రాజకీయ లెక్కలు ప్రత్యేకం.
- చాప కింద నీరులా బీఆర్ ఎస్ ప్రచారం.
- ఉలిక్కిపడి తెరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం.
- బీజేపీ ఇంకా అటు వైపు లేని దృష్టి కోణం.
- పాలక ప్రతి పక్షాలు మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల మీద దృష్టి పెట్టాయి.
- ఎమ్మెల్సీ ఎన్నికలు గెలవాలన్న కసితో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయి.

- మహబూనగర్, రంగారెడ్డి, హైదరాబాద్ కోల్పోకుండా బీఆర్ఎస్ ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టింది.
- సిట్టింగ్ సీటు కోల్పోతే బీఆర్ఎస్ తిప్పలు తప్పవు.
- సిట్టింగ్ ఎమ్మెల్సీ గెల్చుకుంటే బీఆర్ ఎస్ కు తిరుగుండదు.
- దక్షిణ తెలంగాణా వశం చేసుకోవడం పెద్ద పని కాదు.
- నల్గొండ,వరంగల్,ఖమ్మం ఎలాగైనా తిరిగి తన ఖాతాలో వేసుకోవాలని బీఆర్ ఎస్ చూస్తోంది.
- గత ఎన్నికలలో బీఆర్ఎస్ ఓడిపోయింది.
- కాంగ్రెస్ బలపర్చిన తీన్మార్ మల్లన్న గెలవడం జరిగింది.
- ఆ ఎమ్మెల్సీ గెలవడం తో కాంగ్రెస్ కు కొండంత బలమొచ్చింది.
- ఇప్పుడు సరిగ్గా అదే అవకాశం బీఆర్ ఎస్ కు వుంది.
- నల్గొండ ఎమ్మెల్సీ గెలిస్తే బీఆర్ ఎస్ కు తిరుగులేనట్లే.
- వరంగల్, నల్గొండ, ఖమ్మం లలో రాజకీయంగా కాంగ్రెస్ బలంగా వుంది.
- మెజారిటీ ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కు వున్నారు.
- పట్ట భద్రులను వీళ్ళు ప్రభావితం చేస్తారా.. లేదా తేలుతుంది.
- అటు తీన్మార్ మల్లన్న, ఇటు కవిత పార్టీకూడా పోటీ చేస్తారు.
- ఇతర పార్టీలు రంగంలో వుంటాయి.
- గతంలో కాంగ్రెస్, తీన్మార్ మల్లన్న కలవడం వల్ల గెలుపు సొంతమైంది.
- తీన్మార్ మల్లన్న మీద సానుభూతి కలిసి వచ్చింది.
- పట్ట బద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎటు నిలబడతారన్నది చూడాలి.
- అందుకే రిటైర్ ఉద్యోగులకు రెండు వేల కోట్లు విడుదల చేశారు.
- త్వరలో ఉద్యోగాల నోటిఫికేషన్లు వచ్చే అవకాశం లేకపోలేదు.
- ఆ ప్రభావం కాంగ్రెస్ మీద ఎంత ప్రభావం వుంటుందో తేలిపోతుంది.
- వచ్చే ఎన్నికలలో ఏ పార్టీ గెలుస్తుందో క్లారిటీ వస్తుంది.

4 లో




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 03-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 86 రూ॥ 6.00




# సవాల్ విసిరి... తోక ముడిచారు!

గురుకులాల టెండర్లపై చర్చ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోయిందని హరీశ్‌రావు ఫైర్

- రూ.2 వేల కోట్ల గురుకుల టెండర్ స్కాం నుంచి చేనేత, దళితుల హక్కుల వరకు ఆధారాలతో ప్రశ్నించాం
- 6 లక్షల గురుకుల విద్యార్థుల భవిష్యత్తు కోసమే బీఆర్ఎస్ పోరాటం : మాజీ మంత్రి హరీశ్‌రావు







## హైకోర్టు వ్యాఖ్యలతోనూ ప్రభుత్వం మారలేదు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, గురుకులాల టెండర్లు, కొనుగోళ్లలో అవినీతి, చేనేత కార్మికులకు జరిగిన అన్యాయం, దళిత సంస్థల హక్కుల హరణ వంటి కీలక అంశాలపై బహిరంగ చర్చకు సవాల్ విసిరిన కాంగ్రెస్ ప్రభుత్వం చివరకు వెనక్కి తగ్గి పోలీసులను అడ్డుపెట్టుకుని చర్చను భగ్నం చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. "గోల్ కొట్టాలని వచ్చి సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారు. సవాల్ చేసినవారే పారిపోయారు. సబ్జెక్ట్ లేక, సమాధానం చెప్పలేక కాంగ్రెస్ తోక ముడిచింది" అని ధ్వజమెత్తారు.

తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్‌కు వచ్చి రాష్ట్రం రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపిస్తూ సవాల్ విసిరారని గుర్తు చేశారు. కేటీఆర్, తాను తెలంగాణ భవన్‌లో గంటల తరబడి ఎదురుచూసినా మంత్రి రాలేదన్నారు. నిన్న రూ. 8 లక్షల కోట్లు అన్న వారు, ఈరోజు రూ. 7 లక్షల కోట్లు అంటున్నారని, లెక్కలే తెలియని వారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. "చీమూ నెత్తురు, పాలమూరు పౌరుషం ఉంటే జూపల్లి రాజీనామా చేయాలి. సవాల్ చేసి నిలబడలేని వారికి ప్రజల్లో మాట్లాడే హక్కు లేదు" అని అన్నారు.

### చర్చకు రాకుండా పోలీసులతో అడ్డుకున్నారు

గురుకులాల టెండర్లలో భారీ అవినీతి జరిగిందని తాను, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కొప్పుల ఈశ్వర్ ఆధారాలతో బయటపెట్టామని హరీశ్‌రావు చెప్పారు. మొదట కాంగ్రెస్ మంత్రులు ప్రెస్‌క్లబ్‌కు వస్తామని ప్రకటించారని, తర్వాత హరీశ్‌రావే రావాలని షరతులు పెట్టారని అన్నారు. తాము సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వెళ్లేందుకు సిద్ధమైతే పోలీసులు అడ్డుకున్నారని, గన్‌పార్క్‌కూ రానివ్వలేదని ఆరోపించారు. అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్‌లకు ఫోన్ చేసినా స్పందించలేదని, చివరకు కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో కుర్చీలు సిద్ధం చేసినా చర్చకు ఎవరూ రాలేదని ఎద్దేవా చేశారు.

### రూ.2 వేల కోట్ల గురుకుల స్కాం – ఆధారాలతో ఆరోపణలు

గురుకుల కిరాణా టెండర్లను రూ. 800 కోట్లకు పిలిచారని, కొనుగోళ్లలో రూ. 1,142 కోట్ల వ్యవహారం ఉందని, పత్రికల్లో రూ. 200 కోట్ల గోల్‌మాల్ వార్తలు వచ్చాయని తెలిపారు. ఈ మొత్తం కలిపితే దాదాపు రూ. 2 వేల కోట్ల అవకతవకలు జరిగినట్టు స్పష్టమవుతోందన్నారు. పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, గరం మసాలా, ఇతర నిత్యావసర వస్తువులను మార్కెట్ ధరల కంటే ఎక్కువ ధరలకు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఈ టెండర్ విధానంపై కోర్టును కూడా ఆశ్రయించారని గుర్తు చేశారు.

### చేనేత కార్మికుల పొట్ట కొట్టిన కాంగ్రెస్

బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు తీసుకొచ్చిన జీవో ప్రకారం పోలీసు, పాఠశాల, గురుకుల యూనిఫాంలు టెస్కో ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉండేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను పక్కనపెట్టి పెద్ద కాంట్రాక్టర్లకు పనులు అప్పగించిందన్నారు. దీనిపై హైకోర్టు చేనేత కార్మికుల జీవనోపాధిని కాపాడాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వీరాంజనేయ హ్యాండ్‌లూమ్ సొసైటీ మళ్లీ కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

### లిడ్‌క్యాప్, దళితులకు అన్యాయం

2022లో తీసుకొచ్చిన జీవో నెం. 110 ప్రకారం బట్టలు, బూట్ల కొనుగోళ్లు లిడ్‌క్యాప్ ద్వారానే జరగాలని నిబంధన ఉందని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం ఆ జీవోను ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు ఆర్డర్లు ఇచ్చిందన్నారు. లిడ్‌క్యాప్, శ్రీధర్‌బాబు, పీఎంయూ చైర్మన్‌లకు లేఖలు రాసినా పట్టించుకోలేదని, చివరకు హైకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే కొంత మేర ఆర్డర్లు ఇచ్చారని తెలిపారు. "గుజరాత్ దళారులకు ప్రేమ... దళిత బిడ్డలకు అన్యాయం" ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని విమర్శించారు.

### నోట్‌బుక్స్‌లో కమిషన్లు...విద్యార్థులకు ఇబ్బందులు

పాఠశాల విద్యార్థుల నోట్‌బుక్స్ కొనుగోళ్లలో రూ. 150 కోట్ల కమిషన్ కోసం వాటర్‌మార్క్ నిబంధన పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ బయటపెట్టడంతో టెండర్లు రద్దయ్యాయని, కానీ ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలలకు నోట్‌బుక్స్ అందలేదన్నారు. "సీఎం, ఐఏఎస్ అధికారుల పిల్లలు కూడా నోట్‌బుక్స్ లేకుండా పాఠశాలలకు వెళ్తారా?" అని ప్రశ్నించారు.



### ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు

ప్రభుత్వ అవినీతిని బయటపెడుతున్నందుకే ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌పై కక్ష సాధిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆయన భార్య లక్ష్మీభాయి బదిలీ, భద్రత తగ్గించడం రాజకీయ వేధింపులేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతల కుటుంబాలను ఎప్పుడూ లక్ష్యంగా చేసుకోలేదని గుర్తు చేశారు.

### 6 లక్షల గురుకుల విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం

గురుకులాల్లో చదువుతున్న ఆరు లక్షల మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డల భవిష్యత్తును కాపాడేందుకే ఈ పోరాటమని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వ కొనుగోళ్లలో పారదర్శకత తీసుకురావడం, చేనేత కార్మికులు, దళిత సంస్థలకు న్యాయం చేయించడం, గురుకుల విద్యార్థుల ఆహారం, యూనిఫాంలు,విద్యా సామగ్రిలో జరుగుతున్న అవినీతిని అడ్డుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని తప్పించుకోవడం వల్ల ప్రజల ముందు నిజాలు మరింత స్పష్టమయ్యాయని, అవినీతిపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

---

## చేతకాని వాళ్లు సవాల్ ఎందుకు చేయాలి?

"జూపల్లికి దమ్ముంటే తెలంగాణ భవన్‌కు కాకుండా గన్‌పార్క్ వద్దే ఉండాలి"

- కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- పోలీసులతో అడ్డుకుని హరీశ్‌రావు, ప్రవీణ్ కుమార్‌లను అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపణ



హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ చర్చ చేసే ధైర్యం లేదని, సవాళ్లు విసిరి చివరకు వెనక్కి తగ్గిందని బీఆర్ఎస్ వర్కింగ్

05 లో



## గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

- ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే చర్చిస్తాం
- కేసీఆర్ లాగా కడప కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వలేదు
- బీఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొన్నం ప్రతివిమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్

05 లో

## మంత్రులకు చర్చించే దమ్ము ఉంది

- అందుకే ధైర్యంగా గన్‌పార్క్ వద్దకు వచ్చారు
- బీఆర్ఎస్ నేతలే చర్చకు రాలేక పారిపోయారు
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శలు



హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ మంత్రులకు దమ్ము, ధైర్యం ఉందని, అందుకే వారు బహిరంగ చర్చకు ముందుకు వచ్చారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. మంత్రులు పూర్తిగా పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గురువారం హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద ఆయన మాట్లాడారు. తప్పు చేయలేదనే నమ్మకంతోనే ప్రజల ముందుకు వచ్చి

05 లో

---

## సింగరేణి సంస్థను బతికించుకునుడే లక్ష్యం





- డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించింది కేసీఆర్ ప్రభుత్వమే...
- కాంగ్రెస్ పాలనలో సింగరేణి కుంభకోణాల గని....
- 6 నెలలుగా ఆధారాలు సేకరించి ఆరోపిస్తున్నా...
- సైట్ విజిట్ సర్టిఫికెట్ ఎక్సెస్ కు సీఎం బావమరిదికి గని...
- ఆధారాలు తప్పు అని నిరూపిస్తే... రాజీనామా చేస్తా...
- ఆధారాలు నిజమైతే టెండర్లు రద్దు చేస్తారా...?
- భట్టి విక్రమార్క కు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్..
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్మికవర్గానికి వివరాలు తెలిపిన తన్నీరు హరీష్ రావు

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రాంతానికి సింగరేణి సిరుల గని అని, అలాంటి

12 లో

## బీఆర్ఎస్ గూండాగిరికి ప్రభుత్వం భయపడదు

బీఆర్ఎస్ నేతలు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ గూండాగిరికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి బయటపెట్టారని చెప్పారు. అధికారంలోకి వస్తామనే భ్రమతో బీఆర్ఎస్ నేతలు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.
బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. టెండర్ విలువ కంటే ఎక్కువ అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఇదే విధంగా ప్రవర్తిస్తే బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు.
ఆ పార్టీ సవాల్‌ను స్వీకరించి కాంగ్రెస్ మంత్రులు చర్చకు వెళ్లారని, కానీ బీఆర్ఎస్ నేతలే రాకుండా పారిపోయారని విమర్శించారు. అవసరమైతే అసెంబ్లీలో కూడా ఈ అంశంపై చర్చకు తాము సిద్ధమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం

- మాజీ డీజీపీలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు
- అలాగే భారీగా భద్రత కూడా తగ్గిస్తూ ఆదేశాలు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్టుల్లో ఉన్న పోలీసు అధికారులకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలను తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.
ఈ నిర్ణయంతో మాజీ పోలీసు అధికారులకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలను తొలగించనున్నారు. సుమారు 20 మంది మాజీ పోలీసు ఉన్నతాధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు కూడా బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.
మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏ.కే. ఖాన్, ఏ.కే. మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మ, పూర్ణచంద్రరావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ చంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, డీ.టి. నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తాతో పాటు ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్‌కుమార్ తదితర అధికారులకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.
మాజీ అధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు కూడా ఈ నిర్ణయం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు కేటాయించిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని కూడా తొలగించారు. మాజీ డీజీపీలకు ఉన్న ఎస్కార్ట్ వాహనాలను సైతం తొలగించింది పోలీస్ శాఖ.
పలువురు రాజకీయ నేతలతో పాటు పోలీసు అధికారులకు కేటాయించిన గన్‌మెన్‌ల సంఖ్యను కూడా తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. చాలావరకు 'వన్ ప్లస్ వన్' గన్‌మెన్‌లకే పరిమితం చేసింది. రాష్ట్రంలో నక్సల్స్ ప్రభావం పూర్తిగా తొలగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి భారీగా వ్యయభారం ఆదా కానుంది.



## భూపోరాటం రణరంగం!

కవిత అరెస్ట్‌తో బోడుప్పల్‌లో ఉద్రిక్తత

- లాఠీచార్జ్.. తోపులాట.. వందల మంది అదుపులోకి
- ఉద్యమకారులపై దాడి చేశారని టీఆర్ఎస్ ఆరోపణలు
- పోలీసులు బలప్రయోగం చేశారంటూ కాంగ్రెస్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు



హైదరాబాద్, నేటిధాత్రి:
బోడుప్పల్‌లో తెలంగాణ రక్షణ సేన చేపట్టిన భూపోరాటం గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కార్యక్రమాన్ని

12 లో

# ఆ రెండు, డెబ్బైకి సమానం..
# ఎవరు గెలిస్తే వారిదే అధికారం!!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి.

## రాజకీయాలలో రెండు రెళ్ల నాలుగు కాదు..ఆరు!





- ఏ లెక్కలు ఎలా వున్నా రాజకీయ లెక్కలు ప్రత్యేకం.
- చాప కింద నీరులా బీఆర్ ఎస్ ప్రచారం.
- ఉలిక్కిపడి తెరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం.
- బీజేపీ ఇంకా అటు వైపు లేని దృష్టి కోణం.
- పాలక ప్రతి పక్షాలు మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల మీద దృష్టి పెట్టాయి.
- ఎమ్మెల్సీ ఎన్నికలు గెలవాలన్న కసితో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయి.

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎన్నికలంటే ఎప్పుడూ కొత్తే. ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారన్నదానిపై ఎవరికీ అంచనాలుండవు. కొన్ని సార్లు అంచనాలు ఫెయిల్‌కావొచ్చు. పార్టీల వారిగా చేసినా, స్వతంత్ర సంస్థలు సర్వేలు చేసినా అవి విఫలం చెందవచ్చు. కాని అంతిమంగా ప్రజా తీర్పే అసలైన ఫలితం. అందుకే ఎన్నికలను మించిన అంచనాలు మరొకటి వుండదు. సహజంగా ఫైనల్ ఎలక్షన్‌కు ముందు. అప్పుడప్పుడు ప్రీఫైనల్, సెమీ ఫైనల్ లాంటి ఎన్నికలు వస్తుంటాయి. వాటిని నిజంగా అంచనా వేసుకుంటే, ఏ పార్టీ ఫైనల్ ఎన్నికల్లో గెలుస్తుందో స్పష్టంగా అంచనా వేయొచ్చు. ఎందుకంటే ప్రజల ఆలోచనా దృక్పథంలో రకరకాల అంశాలుంటాయి. అవి ఎప్పుడు ఎలా మారుతాయన్నది ఎవరూ చెప్పలేరు. ఒక ఎన్నిక తర్వాత వచ్చే ఎన్నికలకు మార్గాలు చూపుతాయన్న నిజాన్ని అనేకసార్లు రుజువయ్యాయి. అలాంటి ఎన్నికలు తెలంగాణలో త్వరలో జరగనున్నాయి. వచ్చే ఏడాది తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎన్నికలు జరగునన్నాయి. ఆ ఎన్నికలు అన్ని పార్టీలకు ఎంతో ప్రతిష్టాత్మకం. ఆ ఎన్నికలే ఎందుకు అంత ప్రాధాన్యత వుంటుందో కూడా చెప్పుకుందాం. అంతకు ముందు తెలంగాణలో మరికొన్ని ఎన్నికలు కూడా జరగొచ్చు. ముందుగా తెలంగానలో జిహెచ్ఎంసి ఎన్నికలు జరిగే అవకాశం వుంది. ఆ ఎన్నికలు రెండు మూడు నెలల్లో జరగొచ్చు. ఆ తర్వాత తెలంగాణలో పరిషత్ ఎన్నికలు, కొన్ని మున్సిపల్ కార్పోరేషన్ల ఎన్నికలు కూడా వున్నాయి. కాని ఆ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలకు గీటు రాయికాకపోవచ్చు. కాని వచ్చే ఏడాది తొలుత జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు మాత్రం ఫైనల్ ఎన్నికలకు సెమీ ఫైనల్ అని చెప్పక తప్పదు. వచ్చే ఏడాది రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగాల్సి వుంది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎన్నిక జరుగుతుంది. ప్రస్తుతం నియోకజవర్గం నుంచి మాజీ ప్రధాని పివి. నర్సింహారావు కూతురు వాణీదేవి ప్రాతినిద్యం వహిస్తున్నారు. ఆమె టిఆర్ఎస్ నుంచి గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందారు. మరో పట్టు భద్రుల నియోజకవర్గం నల్గొండ, ఖమ్మం, వరంగల్ నుంచి గత ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న పోటీ చేసి గెలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా వున్నారు. ఇద్దరు ఎమ్మెల్సీ పదవీ కాలం వచ్చే ఏడాదితో ముగుస్తోంది. ఆ ఎన్నికలు జరిగితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్నదానిపై ఒక క్లారిటీ వస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలుస్తుందని చెప్పడంలో సందేహం లేదు. ఇదే ఎన్నికలను ప్రామాణికంగా చూసుకుంటే, గత శాసన సభ ఎన్నికలకు ముందు ఆఖరుగా నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల బరిలో లేరు. కాని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్న ఆ ఎన్నికల్లో గెలిచారు. ఇప్పటికే ఎంతో కొంత ప్రజల్లో సానుభూతి కల్గిన తీన్మార్ మల్లన్న ఆ ఎన్నికలో సునాయాసంగా గెలుపొందారు. బిఆర్ఎస్ ఘోర పరావభం పాలైంది. తీన్మార్ మల్లన్న పదివేల మెజార్టీతో గెలుపొందారు. అంటే ప్రజల్లో బిఆర్ఎస్ మీద వున్న వ్యతిరేకత ఆనాడే తెలిపోయింది. ఎందుకంటే పట్టభద్రుల ఎన్నిక అంటే ఎంతో ప్రాదాన్యత కల్గిన ఎన్నిక. ఆ ఎన్నికలో పాల్గొనే ఓటర్లు ఉన్నత విద్యావంతులు. సమాజం మీద అవగాహన వున్నవారు. అందులో నిరుద్యోగులు ఎక్కువగా వుంటారు. ఉద్యోగులుంటారు. రిటైర్డ్ ఉద్యోగులు వుంటారు. అంటే వారిలో అన్ని రకాల ప్రజలుంటారు. ఎన్నికల మీద పూర్తి అవగాహన కల్గిన ఓటర్లు వుంటారు. ముఖ్యంగా విద్యావంతులైన ఆ ఓటర్లలలో రైతులకుటుంబాలుంటాయి. వ్యాపార కుటుంబాలుంటాయి. ఉద్యోగ కుటుంబాలుంటాయి. అంటే కార్మిక,కర్షక అన్ని వర్గాల ప్రజల ఓట్లను పట్టభద్రుల ఎన్నికలు ప్రభావితం చేస్తాయి. గత నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సమయంలో తెలంగాణలో కొన్ని వర్గాలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. అందులో నిరుద్యోగులు ఎక్కువగా వున్నారు. తెలంగాణ వస్తే లక్షల ఉద్యోగాలు వస్తాయనుకున్నారు. కాని వారి ఆశలు అప్పటి వరకు నెరవేరలేదు. తెలంగాణ సమాజం ఊహించినంత ఉద్యోగ కల్పన జరగలేదు. రాష్ట్రంలో ఇతర రంగాలు ఎంతో అభివృద్ది చెందాయి. ముఖ్యంగా తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పన ఎంతో జరిగింది. సాగు వీస్తీర్ణం గణనీయంగా పెరిగింది. సాగు నీటి కల్పన విస్తృతంగా జరిగింది. ఎన్నడూ చూడని చెరువులు నీళ్లతో కళకళలాడాయి. కుల వృత్తులకు ఒక రకంగా పూర్వ వైభవం కూడా వచ్చింది. కాని అవి కొన్ని వర్గాలను సంతృప్తి పర్చినా, రెండోసారి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక మాకు గొర్రెలు, బర్రెలు కాసుకోవడమేనా, చేపలు పట్టుకోవడమేనా? అనే ప్రశ్న సమాజం నుంచి ఉత్పన్నమైంది. అసలు అవి లేని నాడు కుల వృత్తులన్నీ అంతరించిపోయాయని బాధపడిన సందర్భాలు అనేకం వున్నాయి. ఆ కులవృత్తులకు మంచి రోజులు వచ్చిన తర్వాత ఎల్ల కాలం మా జీవితాలు ఇంతేనా? అనే ప్రశ్న మొదలైంది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయన్న మాట నిజం కాదా? నిరుద్యోగులకు ఉద్యోగాలు రావా? ఆంధ్రా వాళ్లు పాతుకుపోయిన, ఉద్యోగాలు ఖాళీ అయినా మాకు అందవా? అని తెలంగాణ నిరుద్యోగుల్లో ఒక అలజడి మొదలైంది. అది కాంగ్రెస్‌పార్టీకి ఆయువు పోసింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిచారు. బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. యువతరం మార్పు కోరుకున్నది. సరిగ్గా అదే సమయంలో కాంగ్రెస్ వస్తే తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రచారం చేశారు. దాంతో నిరుద్యోగులు, యువకులు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలాగైతే బస్సుయాత్రలు చేశారో, సరిగ్గా అదే తరహాలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు ప్రచారం చేశారు. గ్రామాల్లో తమ తల్లిదండ్రులకు కూడా చెప్పి, ఓట్లేయించారు. కాంగ్రెస్ వస్తే ఉద్యోగాలు వస్తాయన్న విషయాన్ని మౌత్ పబ్లిసిటీలాగా వాడుకున్నారు. దాంతో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ వచ్చింది. ఆ మూడు నియోకవర్గాలలో వచ్చినన్ని సీట్లు మరెక్కడా రాలేదు. ఈ మూడు జిల్లాలతోపాటు, మిగతా జిల్లాల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రభావం చూపడంతో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చింది. ఇప్పుడు సరిగ్గా అలాంటి ఎన్నికల సమయం వచ్చింది. ఇప్పుడు రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర్లో వున్నాయి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీదే వచ్చే ఎన్నికల్లో విజయమని చెప్పడంలో సందేహ పడాల్సిన అసవరం లేదు. తొలి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డెబ్బై వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రచారం గెలుస్తుందా? లేక బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లతో వచ్చిన ఉద్యోగాలు బిఆర్ఎస్ ఖాతాలో పడతాయా? లేక కాంగ్రెస్ ఖాతాలో పడతాయా? అన్నది కూడా తేలిపోతోంది. ప్రస్తుతం ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఎటు వైపు నిలుస్తారన్నది తేలిపోతుంది. రైతు బంధుతోపాటు ఆరు గ్యారెంటీల బండారమంతా బైట పడుతుంది. ఓ వైపు రిటైర్డు ఉద్యోగులు తమకు రావాల్సిన బకాయిలు రావడంలేదంటున్నారు. ఉద్యోగులు డిఏలు, ఇంక్రిమెంట్లు అంటున్నారు. అవి వాయిదా పడుతూ వస్తున్నాయి. తెలంగాణలో పబ్లిక్ స్కూళ్ల నిర్మాణంతో, విద్యార్థులు లేని స్కూళ్లను తొలగించడం వంటి అంశాలుకూడా ఆ ఎన్నికల్లో ప్రభావం చూపుతాయని చెప్పడంలో సందేహంలేదు. ఇలా అనేక రకాల సమస్యలు ఆ ఎన్నికలను ప్రభావితం చేయొచ్చు. ఆఖరుకు హైడ్రా వంటి అంశాలు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభావం కనిపించొచ్చు. అవేవీ కాకుండా విద్యావంతమైన సమాజం ఎటు వైపు నిలిస్తే ఆపార్టీకి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయావకాశాలు మెండుగా వుండొచ్చు. ఈ రెండు ఎన్నికలు ఎవరు గెల్చినా వచ్చే ఎన్నికల్లో 7o సీట్లకు పైగా గెల్చుకునే అవకాశం లేకపోలేదు. ఒక్క ఎమ్మెల్సీ గెలిచేందుకు మూడు ఉమ్మడి జిల్లాలో వున్న 35 అసెంబ్లీ నియోజకవర్గాల ఉన్నత విద్యావంతులు ఓటింగ్‌లో పాలు పంచకుంటారు. పాలు, నీళ్లు తేలుస్తారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఇండికేషన్ ఇస్తారు. అంతే!!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# తెలంగాణలో సవాళ్ల రాజకీయాలు!

డెస్క్, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సవాళ్లు, ప్రతిసవాళ్లతో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార పార్టీని ఎండగట్టడమే పనిగా బీఆర్ఎస్ పనిచేస్తోంది. విపక్ష బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ మధ్య సీఎం రేవంత్ రెడ్డి కూడా ఘాటుగానే దాడి చేస్తున్నారు. ఏపీలో కూడా దాదాపు ఇదే తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్ పార్టీని "గొడ్డలి పార్టీ" అంటూ అధికార టీడీపీ దుమ్మెత్తి పోస్తోంది. జగన్ కూడా ఏపీలో చట్టాలకు విలువ లేకుండా పోయిందని అంటున్నారు. మొత్తంగా అభివృద్ధి, ప్రజల అవసరాలు పక్కకు పోయాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లే నడుస్తున్నాయి. తమ రాజకీయం కోసం రాష్ట్ర అభివృద్ధిని, పాలనను పక్కన పెట్టారు.

ఇకపోతే తెలంగాణలో అంతకుమించి అన్నట్లుగా సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పుడే ఎన్నికలు లేవు. మరో రెండేళ్ల సమయం ఉంది. అయినా అప్పుడే ఎన్నికల వేడి పుట్టించేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీది రెండున్నరేళ్ల చెత్త పాలన అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావులు విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు అడపాదడపా విమర్శలు గుప్పిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలపై లెక్కలతో పక్కాగా వివరిస్తామని ప్రతిగా బీఆర్ఎస్ నేతలు సవాళ్లు విసురుతున్నారు. అసెంబ్లీ లేకపోతే వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరఫున తాను చర్చకు వస్తానని, రాహుల్ గాంధీ వస్తారో, ఇంకెవరైనా వస్తారో తేల్చుకోవాలని కేటీఆర్ అన్నారు. తమ పాలన వైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని కేటీఆర్ చాలెంజ్ చేశారు.

కాగా, కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు వస్తానని మంత్రి ప్రతిసవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ సిద్ధంగా ఉందని, దమ్ముంటే చర్చకు రావాలని పేర్కొంది. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీష్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని, తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారని చెప్పారు.

ఇలా రోజుకో సవాల్, ప్రతిసవాల్‌తో రాజకీయాలు నడుస్తున్నాయి. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు? ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడతామని చెప్పారు. సవాళ్లు,



ప్రతిసవాళ్ల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు అడపాదడపా బీజేపీ, బీఆర్ఎస్‌లను లక్ష్యంగా చేసుకుని నేరుగా విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉన్నా, అప్పుడే ఎన్నికల మూడ్ వచ్చేసినట్లు కనిపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు అదే తరహా ప్లానింగ్‌లో ఉన్నాయి. అందునా అధికారంలో ఉన్నాం కాబట్టి ఎక్కడా తగ్గకూడదన్న ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో, ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో కనిపిస్తోంది. రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టేందుకు అవసరమైన ఎత్తుగడలకు ఆయన పదును పెడుతున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే మళ్లీ కాంగ్రెస్ సర్కార్ వస్తుందని, తానే సీఎం అవుతానని పదేపదే ప్రకటిస్తున్నారు.

ఇదంతా ఒక ఎత్తయితే, విపక్ష బీఆర్ఎస్, బీజేపీలను దెబ్బకొట్టడంతో పాటు బలంగా లేని చోట కాంగ్రెస్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారని తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ ఎక్కడైతే బలంగా లేదో అక్కడి నుంచే కార్యాచరణ మొదలు పెట్టాలని రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టడానికి అక్కడి నుంచే యుద్ధం ప్రారంభించాలని సిద్ధమవుతున్నారు.

ప్రస్తుతం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో దీనికి సంబంధించిన చర్చలు గట్టిగానే నడుస్తున్నాయి. వచ్చే డిసెంబర్ నుంచి తన పొలిటికల్ స్కెచ్‌ను అమలు చేసే పనిలో ముఖ్యమంత్రి ఉన్నట్టు తెలుస్తోంది. అందుకు ఇప్పటినుంచే గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టినట్టు సమాచారం.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకొస్తానని ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా పొలిటికల్ గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో ఉన్నారన్నది పొలిటికల్ టాక్. డిసెంబర్ తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే ఉండాలని రేవంత్ నిర్ణయించినట్టు కనిపిస్తోంది. అందుకోసం ప్రధానంగా ఉత్తర తెలంగాణపై ఫోకస్ పెట్టబోతున్నారట.

దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. గత ఎన్నికల్లో ఆ విషయం నిరూపితమైంది కూడా. కానీ ఉత్తర తెలంగాణలో బీజేపీ బలపడుతున్నందున ఇక అక్కడ ఫోకస్ చేయాలన్నది సీఎం ప్లాన్‌గా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ నుంచే తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేసే పనిలో భాగంగా బస్సు యాత్ర లేదా పాదయాత్ర చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.

ప్రభుత్వ పథకాల అమలు, రాజకీయ ఎత్తుగడలను అక్కడి నుంచే అమలు చేయాలని భావిస్తున్నారని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్, బీజేపీల కట్టడిని అక్కడి నుంచే మొదలుపెట్టాలనుకుంటున్నట్లు అర్థమవుతోంది. ఓటు బ్యాంకును పెంచుకోవడంతో పాటు, తన రెండున్నరేళ్ల పాలన, గత బీఆర్ఎస్ పాలనపై చర్చకు పెట్టడంతో పాటు కేంద్రంలోని బీజేపీ తీరు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా ప్రజలు మాట్లాడుకునేలా చేయాలనుకుంటున్నట్టు సమాచారం.

గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు కూడా విపక్ష పార్టీలకు చెక్ పెట్టే లక్ష్యంతో ఏకంగా రెండు పార్టీలపై దాడిని ముమ్మరం చేశారు. దీంతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది.

# భారత సెమీకండక్టర్ విప్లవం.




## సాంకేతిక సార్వభౌమత్వం, ఆర్థిక స్వావలంబన దిశగా సరికొత్త అడుగులు

"నేటిధాత్రి",న్యూఢిల్లీ:

భారతదేశ పారిశ్రామిక, సాంకేతిక చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడుతోంది. దిగుమతులపై దశాబ్దాల కాలంగా ఉన్న ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ, సెమీకండక్టర్ల రంగంలో స్వదేశీ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి దేశం అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆర్థిక వృద్ధి, జాతీయ భద్రత, భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాలకు సెమీకండక్టర్లు (చిప్స్) కీలకమైన ఈ కాలంలో, భారతదేశ సాంకేతిక సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి ఈ చొరవ ఒక వ్యూహాత్మక జాతీయ ప్రయత్నంగా మారింది.

ఒకప్పుడు అసాధ్యమని భావించిన కల నేడు నిజమైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ?1.64 లక్షల కోట్లకు పైగా సంచిత పెట్టుబడి ఒప్పందాలతో కూడిన సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇది ఈ మిషన్ యొక్క వేగాన్ని, స్థాయిని స్పష్టం చేస్తోంది. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం 1.0) -- పునాది రాయి

సెమీకండక్టర్ల వ్యూహాత్మక ప్రాముఖ్యతను గుర్తించిన భారత ప్రభుత్వం, భారీ ఆర్థిక కేటాయింపులతో 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 1.0' (×ూవీ 1.0) ను ప్రారంభించింది. దేశంలో సెమీకండక్టర్ తయారీ, డిజైన్ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి ఒక నిర్మాణాత్మక జాతీయ ప్రయత్నానికి ఇది నాంది పలికింది.

ఈ మొదటి దశలో భాగంగా సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్లు (ఫ్యాబ్స్), అవుట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఏటి) సౌకర్యాలు, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్ అండ్ ప్యాకేజింగ్ (ఏటిఎమ్ పి) యూనిట్లు, కాంపౌండ్ సెమీకండక్టర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి పెట్టారు. అలాగే, 'డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్' (డిఎల్ఐ) పథకం ద్వారా దేశీయ చిప్ డిజైన్ స్టార్టప్‌లకు ప్రభుత్వం అండగా నిలిచింది. దీనికోసం స్పష్టమైన ప్రోత్సాహక ప్యాకేజీలు, సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంతో గ్లోబల్ టెక్ దిగ్గజాలు భారత్ వైపు చూడటం ప్రారంభించాయి.

### ఐఎస్ఎమ్ 1.0 సాధించిన కీలక విజయాలు

ఇండియా సెమీకండక్టర్ మిషన్ 1.0 దేశంలో వైవిధ్యభరితమైన ఉత్పాదక స్థావరాన్ని సృష్టించడంలో విజయవంతమైంది.

మైక్రాన్ టెక్నాలజీ విజయం: గుజరాత్‌లోని మైక్రాన్ టెక్నాలజీ నూతన సదుపాయంలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడం ఈ మిషన్ సాధించిన మొదటి అతిపెద్ద విజయంగా నిలిచింది.

టాటా–పీఎస్ఎమ్‌సీ ప్రాజెక్ట్: గుజరాత్‌లోని ధోలేరాలో టాటా ఎలక్ట్రానిక్స్, తైవాన్‌కు చెందిన పీఎస్ఎమ్‌సీ భాగస్వామ్యంలో ఏర్పాటు కానున్న ప్రాజెక్ట్ శరవేగంగా దూసుకుపోతోంది. ఇది భారతదేశపు మొట్టమొదటి కమర్షియల్ సిలికాన్ వేఫర్ ఫ్యాబ్రికేషన్ సౌకర్యంగా నిలవనుంది.

ప్రాంతీయ విస్తరణ: గుజరాత్‌తో పాటు టాటా ఎలక్ట్రానిక్స్, కేన్స్ సెమికాన్ వంటి సంస్థల ప్రాజెక్టులు నిర్మాణ అడ్వాన్స్‌డ్ దశకు చేరుకున్నాయి. ఇవి ఈ ఏడాదిలోనే ఉత్పత్తిని ప్రారంభించనున్నాయి. అటు రాజస్థాన్‌లోనూ తొలి సెమీకండక్టర్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. ఇది దేశవ్యాప్తంగా ఉత్పాదక వికేంద్రీకరణను సూచిస్తోంది.

చిప్ డిజైన్‌లో ప్రగతి: తయారీతో పాటు, డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా పలు చిప్ డిజైన్ ప్రాజెక్టులు విజయవంతంగా టేప్–అవుట్స్ పూర్తి చేసుకున్నాయి. పేటెంట్లు నమోదు చేయడమే కాకుండా, వెయ్యి మందికి పైగా ప్రత్యేక ఇంజనీర్లకు ఈ రంగంలో శిక్షణ ఇచ్చారు.

### డీప్ మాన్యుఫ్యాక్చరింగ్: కాంపోనెంట్ ఎకోసిస్టమ్ బలోపేతం

సెమీకండక్టర్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, అనుబంధ క్లిష్టమైన భాగాల దేశీయ తయారీని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని జేవార్‌లో ?6,750 కోట్ల విలువైన అధునాతన ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పిసిబి) తయారీ ప్రాజెక్టులకు ఇటీవల శంకుస్థాపన జరిగింది.

భారతదేశం ఇప్పటివరకు ఏటా సుమారు ?40,000 కోట్ల విలువైన హై–డెన్సిటీ, మల్టీ–లేయర్ (20–22 లేయర్లు గల) అధునాతన పిసిబిలను దిగుమతి చేసుకుంటోంది. జేవార్ ప్రాజెక్టుల ద్వారా దేశీయంగానే వీటి ఉత్పత్తి జరగనుంది, దీనివల్ల విదేశాలపై ఆధారపడటం భారీగా తగ్గుతుంది. ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు, రక్షణ రంగ పరికరాలు, అధునాతన సాంకేతికతలకు అవసరమైన ఈ పీసీబీల తయారీ 'డీప్ మాన్యుఫ్యాక్చరింగ్' దిశగా భారత్ వేసిన ఒక పెద్ద అడుగు.

### సరికొత్త మైలురాయి: ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0

మొదటి దశ విజయవంతమైన పునాది ఆధారంగా, ప్రభుత్వం ఇప్పుడు 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' (ఐఎస్ఎం2.0) ను ప్రకటించింది. కేంద్ర బడ్జెట్ 2026–27 లో ప్రత్యేక ఆర్థిక కేటాయింపులతో ప్రకటించిన ఈ రెండవ దశ, భారతదేశ సెమీకండక్టర్ ప్రయాణంలో తదుపరి వ్యూహాత్మక మైలురాయి.

మొదటి దశ కేవలం చిప్ తయారీ, అసెంబ్లీ, ప్యాకేజింగ్‌లపై దృష్టి పెట్టగా, సెమీకండక్టర్ మిషన్ 2.0 విలువైన సప్లై చైన్ లోకి మరింత లోతుగా వెళ్లనుంది. దీని ప్రధాన లక్ష్యాలు:

1. సెమీకండక్టర్ ఉత్పాదక పరికరాలు దేశీయంగా తయారు చేయడం.
2. స్పెషాలిటీ మెటీరియల్స్, రసాయనాల (కెమికల్స్) లభ్యతను పెంచడం.
3. అధునాతన ప్యాకేజింగ్ టెక్నాలజీలు, కాంపౌండ్ సెమీకండక్టర్ల అభివృద్ధి.
4. స్వదేశీ సెమీకండక్టర్ మేధో సంపత్తి (ఐపి) ని సృష్టించడం.
5. అంతర్జాతీయ స్థాయి పరిశోధన (ఆర్‌డిడి), శిక్షణా మౌలిక సదుపాయాలను నిర్మించడం.

దిగుమతి చేసుకునే పరికరాలు, ముడి పదార్థాలపై ఆధారపడటాన్ని తగ్గించి, సమగ్ర స్వయంసమృద్ధిని సాధించడమే లక్ష్యంగా ఈ ఫేజ్ 2.0 రూపుదిద్దుకుంది.

### వ్యూహాత్మక ప్రాముఖ్యత మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు

రక్షణ వ్యవస్థలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), 5+ టెలికమ్యూనికేషన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీఎస్), క్లిష్టమైన మౌలిక సదుపాయాలకు సెమీకండక్టర్లు అత్యంత కీలకం. ఈ రంగంలో బలమైన దేశీయ సామర్థ్యాలను పెంపొందించుకోవడం భారతదేశ దీర్ఘకాలిక వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి, జాతీయ భద్రతకు అత్యవసరం.

సరఫరా గొలుసులో (సప్లై చైన్) విదేశాలపై మితిమీరిన ఆధారపడటం వల్ల వచ్చే నష్టాలను తగ్గించుకుంటూ, గ్లోబల్ సెమీకండక్టర్ సప్లై చైన్‌లో భారత్ ఒక నమ్మకమైన, విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోంది. ఇందులో భాగంగా యునైటెడ్ స్టేట్స్, తైవాన్, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాలను భారత్ కుదుర్చుకుంది. ఈ సహకారం దేశంలోకి అధునాతన సాంకేతికతను, పెట్టుబడులను తీసుకురావడమే కాకుండా, స్వంత సామర్థ్యాలను క్రమంగా పెంచుకోవడానికి తోడ్పడుతోంది.

### ముగింపు: స్వావలంబన వైపు ప్రయాణం

విధాన రూపకల్పన, భారీ ప్రాజెక్టుల ఆమోదం నుండి క్షేత్రస్థాయి అమలు, వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం వరకు భారతదేశ సెమీకండక్టర్ రంగాన స్పష్టమైన పురోగతి కనిపిస్తోంది. ఇది ప్రభుత్వ స్థిరమైన విధానాలకు, స్పష్టమైన దార్శనికతకు అద్దం పడుతోంది.

ఇక్కడ ఆమోదించబడిన ప్రతి ప్రాజెక్ట్, స్థాపించబడిన ప్రతి సదుపాయం దేశంలో దిగుమతుల భారాన్ని తగ్గించడమే కాకుండా, వేలాది మందికి ఉపాధిని కల్పిస్తోంది, నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేస్తోంది. గ్లోబల్ టెక్నాలజీ మార్కెట్లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేస్తోంది. ఐఎస్ఎమ్ 1.0 తో బలమైన పునాది వేసిన భారత్, ఇప్పుడు ఐఎస్ఎమ్ 2.0 ద్వారా దీర్ఘకాలిక సాంకేతిక స్వయంసమృద్ధిని సాధించే దిశగా పటిష్టమైన అడుగులు వేస్తోంది. రాబోయే రోజుల్లో గ్లోబల్ సెమీకండక్టర్ హబ్‌గా భారతదేశం అవతరించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

## రైల్వే కోడూరు నుంచి పథకం ప్రారంభించిన కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం



తిరుపతి, నేటిధాత్రి:

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం వీబీ జీ రామ్ జీ ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఘట్టానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికైంది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' పథకాన్ని ఏపీ నుంచి ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వచ్చింది. ముక్కావారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు నేతలూ లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్దిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎంలు కలిసి వీబీజీ రామ్ జీ జాబ్ కార్డులను అందజేశారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ లు వీబీ జీ రామ్ జీ ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్ లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విడుదల చేశారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజివికా మిషన్ పోర్టల్ ను నేతలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.." వీబీ జి రామ్ జీ పథకం ఏపీలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావటం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీజీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది. కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4 వేల కోట్ల వ్యయంతో వీబీజీ రామ్ జీ కింద పనులు చేపడతాం. రూ.11 వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపు రేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రామీణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీజీ రామ్ జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకం వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం. గాలేరు నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకువస్తాం, జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్ట్రాలు వ్యయం చేసేలా ఈ పథకం చేపట్టటం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకే మారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కే దక్కింది. 7,000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.మీ మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పని దినాలు కల్పించి, రూ.16,695 కోట్లు ఖర్చు చేశానీ. ఈ ఏడాది 10 వేల కి.మీ. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.మీ. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.మీ. మేజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా జీ రామ్ జీ పథకం కింద నిర్మించవచ్చు". అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించామని సీఎం అన్నారు. రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నామని.. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నామని వివరించారు. సీఎం మాట్లాడుతూ "కేంద్రం అమరావతికి సహకారం అందించింది. వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికల ముందు ఓ మాట ఎన్నికలు అయ్యాక మరో మాట మాట్లాడారు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థం అయ్యిందా. అమరావతిని ఆపటం ఎవరి తరమూ కాదు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టటంతో పాటు రైల్వే జోన్ సాధించాం. గూగుల్ డేటా సెంటర్ తో పాటు పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్ వస్తోంది. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతాం. దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం రాయలసీమ. త్వరలోనే రూ.40 వేల కోట్లతో ప్రభుత్వం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టీకల్చర్ హబ్ కు త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. సత్యవేడులో హీరో మోటార్స్ సైకిళ్ల తయారీ యూనిట్ ఉంది. తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ వస్తోంది. ప్రజల మనిషి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే సమస్యల్ని పరిష్కరించారు. తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు, రహదారులు, పీఎంఏవై కోసం నిధులు ఇచ్చారు. దీనికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా ఏపీని తయారు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బంగారం గనులు ఉన్న జొన్నగిరి పేరును చారిత్రక పేరు స్వర్ణ గిరిగా మార్చాం. నిస్వార్థంగా పనిచేసే కూటమి నేతలకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాను. భారత మాతకు వికసిత్ భారత్ – తెలుగు తల్లికి స్వర్ణాంధ్ర సంకల్పం చేశాం. స్వర్ణాంధ్ర ప్రదేశ్ అన్ స్టాపబుల్. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఏపీకి నేను మేనమామ – కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎం చంద్రబాబుతో కలిసి వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభించిన అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకే వీబీజీ రామ్ జీ కింద రూ.7.5 లక్షల కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించామని అన్నారు. ఈ 9 నెలల కాలానికి ఈ పథకం కింద ఏపీకి కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు విడుదల చేస్తామని అన్నారు. స్వయంగా గ్రామ సభలే పంచాయితీలో పనుల్ని నిర్దేశించుకుంటాయని తెలిపారు. తనను మధ్యప్రదేశ్ లో అంతా మామాజీ అని పిలుస్తారని.. ఇప్పుడు ఏపీకి కూడా తాను మేనమామనే అయ్యానని మంత్రి వ్యాఖ్యానించారు. ఏ మేనమామ ఖాళీ చేతులతో రాడని.. ఏపీకి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 74,212 పక్కా ఇళ్లు, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రోడ్ల నిర్మాణానికి రూ.422 కోట్ల నిధులు ఇవ్వనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన పత్రాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎంలకు ఆయన అందజేశారు. అలాగే 2,16,250 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కొనుగోలు చేస్తుందని ఆయన ప్రకటించారు. దీనికి సంబంధించిన పత్రాలను కూడా సీఎం చంద్రబాబుకు ఆయన అందజేశారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఎక్కడా చేయి విడిచి పెట్టేది లేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమ పుట్టిన రోజున కనీసం ఒక మొక్క నాటేలా సంకల్పం తీసుకోవాలని మంత్రి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్, మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే అరవశ్రీధర్ సహా ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చేతకాని వాళ్లు సవాల్ ఎందుకు చేయాలి?



హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ చర్చ చేసే ధైర్యం లేదని, సవాళ్లు విసిరి చివరకు వెనక్కి తగ్గిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర అప్పులు, పాలన, అవినీతి అంశాలపై చర్చిద్దామని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ స్వీకరించి తెలంగాణ భవన్‌కు ఉదయం 11 గంటలకు వస్తానని ప్రకటించి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. చేతకాని వాళ్లు సవాళ్లు ఎందుకు చేయాలని, తెలంగాణ భవన్‌కు వస్తామని చెప్పి చివరకు పారిపోవడం ఎందుకని ఎద్దేవా చేశారు.

తెలంగాణ భవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, "చేతగాని వాళ్లకు మాటలెక్కువ... చెల్లని నాణేనికి గీతలెక్కువ" అని వ్యాఖ్యానించారు. తాను గన్‌పార్క్‌కు వెళ్తే చార్మినార్‌కు రమ్మంటారేమోనని కాంగ్రెస్ నాయకుల తీరును ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఎక్కడైనా బహిరంగంగా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి తమకు మాట్లాడే అవకాశం కల్పించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ఆధారాలతో సహా నిరూపిస్తామని అన్నారు. సంక్షేమ శాఖలో రూ.2,000 కోట్ల కుంభకోణం జరిగిందని హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చర్చకు తీసుకురావాలని, కానీ చర్చకు బదులుగా పోలీసులతో అడ్డుకున్నారని ఆరోపించారు. హరీశ్‌రావు, ప్రవీణ్ కుమార్‌లను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆదానిని మించిపోయేలా "అనుముల బ్రదర్స్" సంపాదిస్తున్నారని కూడా కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో 56 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేవలం 5 వేల ఉద్యోగాలే ఇస్తామని చెబుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం స్థానిక యువతకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. చేతగాని, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లు నిర్మించిందని, కాంగ్రెస్ ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా తాము దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎక్సైజ్ శాఖలో జీవో జారీ అయినా ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకే తెలియదని ఆరోపించిన కేటీఆర్, ఆయన నిర్వాకం వల్ల ఓ నిజాయితీ గల అధికారి బలయ్యారని విమర్శించారు. ప్రభుత్వం విమర్శలకు సమాధానం చెప్పకుండా పోలీసులను ఉపయోగించి ప్రతిపక్షాన్ని అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజల ముందే వాస్తవాలు తేల్చేందుకు బీఆర్ఎస్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

- ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే చర్చిస్తాం
- కేసీఆర్ లాగా కడప కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వలేదు
- బీఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొన్నం ప్రతివిమర్శలు



హైదరాబాద్, నేటిధాత్రి:

గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సవాల్‌తో మంత్రులు గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు.

ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని, కానీ రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు మధ్యాహ్నం 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు.

కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు.

"గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా? టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా? రూ.5 వేల కోట్లా? బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి... మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం. మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము."

మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలని, లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుందని అన్నారు.

బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. "ఆయన అవినీతి చేసి ఉండొచ్చు... ఆర్ఎస్‌పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దు" అని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# మంత్రులకు చర్చించే దమ్ము ఉంది



హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ మంత్రులకు దమ్ము, ధైర్యం ఉందని, అందుకే వారు బహిరంగ చర్చకు ముందుకు వచ్చారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. మంత్రులు పూర్తిగా పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గురువారం హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద ఆయన మాట్లాడారు. తప్పు చేయలేదనే నమ్మకంతోనే ప్రజల ముందుకు వచ్చి మంత్రులు చర్చకు సిద్ధమయ్యారని చెప్పారు. అలాగే హరీశ్‌రావు అండ్ కో చర్చకు రావాలని కోరితే వారు తప్పించుకుంటున్నారని విమర్శించారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి విమర్శలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురుకులాలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు మంత్రులు ముందుకొచ్చారని దానం నాగేందర్ పేర్కొన్నారు.

కాగా, గురుకులాల నిర్వహణ, అవినీతి ఆరోపణల అంశంపై రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహ్మద్ అజారుద్దీన్ బహిరంగ చర్చకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పలు అంశాలపై చర్చించడానికి సిద్ధమని తెలిపారు. అయితే, ఈరోజు కాంగ్రెస్ మంత్రులు మొదట అసెంబ్లీకి బయలుదేరారు. అనంతరం గన్‌పార్క్‌కు చేరుకుని తమ సన్నద్ధతను ప్రకటించారు. గురుకులాల వ్యవహారంలో తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, అవినీతి ఆరోపణలపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని మంత్రులు స్పష్టం చేశారు.

# సీపీ మేడమ్ శ్వేతా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్




హైదరాబాద్, నేటిధాత్రి:

తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్ పోలీసు కమిషనర్ (సీపీ) శ్వేతా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశంలో నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలు, యువత సామాజిక బాధ్యత వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను కొంగర ప్రభాకర్ అభినందించారు.

ఈ సందర్భంగా సీపీ శ్వేతా రెడ్డి ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని పేర్కొన్నట్లు సమాచారం. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ఆమె సూచించారు.

అనంతరం కొంగర ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ నిరంతరం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సీపీ శ్వేతా రెడ్డికి తన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫోటో ఫ్లెక్సీని ధ్వంసం గణపురంలో ఉద్రిక్తత

**మద్యం మత్తులో ట్రాక్టర్‌తో ఢీకొట్టిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి.... ఐసా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి డిమాండ్....విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తితోనే కొత్త విగ్రహం ఏర్పాటు చేయించాలని డిమాండ్...**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలోని గాంధీనగర్‌లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మద్యం మత్తులో ట్రాక్టర్ నడుపుతూ వచ్చిన మంకు శ్రీకాంత్ అనే వ్యక్తి విగ్రహాన్ని ఢీకొట్టడంతో అది దెబ్బతిన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, అంబేద్కర్ అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఘటనపై స్పందించిన ఐసా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి మాట్లాడుతూ, దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కావడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. బాధ్యుడైన వ్యక్తిపై వెంటనే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని ఆదర్శప్రాయమైన శిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ప్రజా నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించడంలో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.అదేవిధంగా విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తితోనే కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఐసా విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత నిందితుడిదేనని, ప్రజల విశ్వాసాలు భావోద్వేగాలను దెబ్బతీసిన ఈ ఘటనను ప్రభుత్వం, పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని బుర్ర స్వాతి పేర్కొన్నారు.ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గాంధీనగర్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి బంద్ సుజాత, శృతి తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అవమానించే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విగ్రహం పునరుద్ధరణతో పాటు బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# కురుస్తున్నన వర్షాలు.. కారుతున్న సింగరేణి క్వార్టర్లు

**నరకప్రాయంగా కార్మిక కుటుంబాల జీవనం....ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు.. సివిల్ సిబ్బంది తీరుపై సింగరేణి కార్మికుల తీవ్ర ఆగ్రహం!**




**నస్పూర్, నేటిధాత్రి:** సింగరేణి సంస్థకు రక్తాన్ని చెమటగా మార్చి లాభాలు తెచ్చిపెడుతున్న కార్మికులకు కనీస వసతులు కరువయ్యాయి.నస్పూర్ ఏరియాలోని నాగార్జున కాలనీ,షిర్కే ప్రాంతాల్లో గల సింగరేణి క్వార్టర్లు అధ్వాన్నంగా మారాయి.ఇటీవల కురుస్తున్న వర్షాలకు క్వార్టర్ల పైకప్పులు లీకవుతుండటంతో కార్మిక కుటుంబాలు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నాయి. పైకప్పుల నుండి వర్షపు నీరు ఇళ్లలోకి భారీగా చేరుతుండటంతో నిత్యావసర వస్తువులు,గృహోపకరణాలు,ఫర్నిచర్ పూర్తిగా తడిసి ముద్దవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్లంతా జలమయం కావడంతో చిన్నపిల్లలు,వృద్ధులు, మహిళలు రాత్రంతా నిద్రలేకుండా గడపాల్సి వస్తోందని,వర్షం వస్తే ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు.

**సివిల్ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం:** ఈ లీకేజీల సమస్యపై ఫిర్యాదు చేసేందుకు సింగరేణి సివిల్ కార్యాలయానికి వెళ్లిన కార్మికులకు చేదు అనుభవమే ఎదురవుతోంది.అక్కడి సిబ్బంది బాధ్యతారాహిత్యంగా సమాధానాలు చెబుతూ,దురుసుగా వ్యవహరిస్తున్నారని కార్మికులు మండిపడుతున్నారు.సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాము ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నిస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి:** ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,నాగార్జున కాలనీ,షిర్కే ఏరియాలోని క్వార్టర్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని కార్మిక సంఘాలు,కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.అలాగే, కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సివిల్ కార్యాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి.

**వి సి కే పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ శనగరపు మహేష్ డిమాండ్.**



**చిట్యాల, నేటిధాత్రి:** ప్రస్తుతం విద్యా వ్యవస్థలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఫీజుల భారం, హాస్టల్ సౌకర్యాల లోపం, స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడం, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి.ఈ సమస్యలు విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు అధికంగా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సంబంధిత విద్యా శాఖ మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా స్కాలర్‌షిప్‌లను సమయానికి విడుదల చేయడం, హాస్టల్ సౌకర్యాలను మెరుగుపరచడం, పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించడం వంటి చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం ద్వారా మాత్రమే విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వి సి కె పార్టీ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి శనిగరపు మహేష్ అన్నారు,

# సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా సూర దేవరాజు నియామకం



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సూర దేవరాజును నియమిస్తూ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవిని అప్పగించిన పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్‌తో పాటు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని సూర దేవరాజు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి



**నడికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి రావుల అనిత - కిషన్ దంపతుల కుమార్తె అక్షిత - రజనీకాంత్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కవితకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**టీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ తడిగొప్పుల మల్లేష్....**



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను టీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ తడిగొప్పుల మల్లేష్ తీవ్రంగా ఖండించారు. మహిళా నాయకురాలిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుత పదవిలో ఉన్న ప్రజాప్రతినిధికి తగదని, అభివృద్ధిపై విమర్శలకు వాస్తవాలతో సమాధానం చెప్పాల్సింది పోయి వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. కవితపై చేసిన వ్యాఖ్యలకు నాయిని రాజేందర్ రెడ్డి భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే హైదరాబాద్ ఉప్పల్ బాగాయత్‌లో జరిగిన భూ పోరాటంలో కవిత పిలుపు మేరకు తడిగొప్పుల మల్లేష్ పాల్గొన్నట్లు తెలిపారు.

# వనపర్తి లో పిచ్చి కుక్కల బెడద



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంవివిధ వార్డులలో అదేవిధంగా 33 వ వార్డులో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి ఇంటి ఏరియా శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం దివంగత మాజి ఎమ్మెల్యే జయరాములు సీనియర్ జర్నలిస్ట్ పొలిశెట్టి బాలకృష్ణ ఇంటి దగ్గర పిచ్చి కుక్కల బెడద చిన్నపిల్లలు వృద్ధులను వెంటబడి కరుస్తూన్నాయని బాబు రావ్ బిల్లింగ్ లో వీది కుక్కలు నివాసం ఏర్పాటు చేసుకున్న యని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఏర్పుల సుమిత్ర మ్మ బచ్చు రాం మోహన్ సత్యకుమార్ బాల్ రాజు పురుషోత్తం ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు చిన్నపిల్లలు 33 వవార్డులో కూచుపుడి డాన్స్ నేర్చుకోవాడాని శిక్షణ పొందుతున్నారని ప్రజలు తెలిపారు కుక్కల బెడద పై చిన్నపిల్లలు వృద్ధులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని జిల్లా బి జేపీ కిసాన్ మోర్చా నేత ఏర్పుల జ్ఞనేశ్వ ర్ యాదవ్ 33 వ వార్డు మాజి మున్సిపల్ కౌన్సిలర్ ఏర్పుల సుమిత్రమ్మ ఆవేదన వ్యక్తంచేశారు శ్రీవెంకటేశ్వర దేవాలయం భక్తులు వెళ్ళేటప్పుడు కుక్కలు వెంట బడి కరుస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు వెంటనే జిల్లా ఉన్నత అధికారులు మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి కుక్కలను తరలించాలని వారు కోరారు

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి....1.26 కోట్లతో సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన...**

**పరకాల, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.దామెర మండలంలోని దుర్గంపేట, ఊరుగొండ, పసరగొండ, దమ్మన్నపేట, ఒగ్లాపూర్,ల్యాదేళ్ల,దామెర,కొగిల్వాయి గ్రామాల్లో 1.26 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం



పనిచేస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.మహిళల సాధికారత కోసం మహిళా డెయిరీ,వీహబ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి బాట పట్టాయని,గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు






**నర్సంపేట, నేటిధాత్రి:** బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపేట్ రోడ్ లో గల బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి,ట్రెజరర్ వనజ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ భారతరత్న అవార్డు గ్రహీత పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా సేవలందించిన డాక్టర్ బిధయ్ చంద్రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు దేశాల్లో ఈ వేడుకను జరుపుకుంటారు. ఆరోగ్య సమస్య లక్ష్యంగా ఎంచుకొని అంకితభావంతో నిస్వార్థంగా రోగులకు సేవలు చేయడమే వైద్యుల గురుతర బాధ్యత ఆ దిశగా విద్యార్థులు బాగా చదివి వైద్య వృత్తిలో స్థిరపడి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైద్యుల వేషధారణలో స్పీచ్ లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి గౌడ్,భవాని, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**దుగ్గొండి, నేటిధాత్రి:** దుగ్గొండి మండలం మధిర గ్రామానికి చెందిన మండల నర్సయ్య--ఐలమ్మ దంపతుల కుమారుడు హరీష్, స్వర్ణలతల వివాహ మహోత్సవానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాల మధ్య కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్ రావు,జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే: గ్రామ ప్రజల హర్షం



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల కేంద్రమైన గ్రామంలో గురువారం సీసీ రోడ్డు మురికి కాలువలు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజి ఎంపీపీ బొగ్గల సంగమేశ్వర్,యువ నాయకులు కొనింటి మిథున్ రాజ్ భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు .జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మంజూరు చేయించిన నిధులతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ పనులు చేపట్టారు. రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులు ఈ పరిణామంతో సంతోషం వ్యక్తం చేశారు.నియోజకవర్గాల్లో ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి నిరంతరం రోడ్డు పనులను ప్రారంభిస్తునరు.జహీరాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో ప్రజా సౌకర్యం కోసం రోడ్డు పనుల నిర్మాణం ప్రారంభిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఝరాసంగం మాజి సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జగదీష్, గ్రామ సర్పంచ్ వినోద బాలరాజ్,పట్టణ ఉప సర్పంచ్ మమతా గడ్డం అనిల్ అధ్యక్షులు ఎజాస్ బాబా,మాజి ఉప సర్పంచ్ హమీద్ సాబ్ , ప్రకాష్ ,నవీన్, సంగమేశ్వర, తేజమ,ప్రవీణ్, ఎంపీ నాగన్న,సజ్జన్,ఫయాజ్, విలాస్, అజీమ్, విజయ్,బి సంగన్న,దత్తు,గోపాల్,అజర్, తదితరులు పాల్గొన్నారు,

**ప్యాలవరం...**గ్రామ సర్పంచ్ సర్పంచ్ నర్మదరాణి రాజ్ కుమార్ ఉప సర్పంచ్ రవి మాజీ సర్పంచ్ బసవరాజ్ మాజీ ఉప సర్పంచ్ మాణిక్ యాదవ్ వార్డ్ సభ్యు లు శ్రీకృష్ణ కార్యకర్తలు గాండ్ల సంగన్న బస్వరాజ్ శిరోమణి అంజన్న మహేష్ లక్ష్మణ్ బక్కన్న అంజన్న

**చిలెమామిడి...** గ్రామ సర్పంచ్ జైరాజ్,ఉప సర్పంచ్ రాచన్న ,గోపాల కృష్ణ రవి,సత్తార్ మియా,జర్నయ్య,అంజన్న,రాజు, వసంత్, యేసు,నరేష్ ,గ్రామాల ప్రజలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కలిసిన జహీరాబాద్ నాయకులు..



**జహీరాబాద్, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారిని కలిసిన జహీరాబాద్ నియోజకవర్గం మైనార్టీ నాయకులుమడిగి సర్పంచ్ హర్షద్ జామ పటేల్ బెంగుళూరు లో మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు గారిని కలిసిన జహీరాబాద్ నియోజకవర్గం మైనార్టీ నాయకులు మడిగి సర్పంచ్ హర్షద్ జామ పటేల్ గారు.ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ వర్గ పోరులో పార్టీ నష్టం జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు జరగడంతో కార్యకర్తలకు చాలా రకాలుగా నష్టం వాటిల్లుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గురించి ఎవరికైనా వివరిద్దామన్న అసలు పట్టించుకోవడంలేదని అన్నారు.

# భువనగిరి గడ్డపై రాజ్యాధికార సమరభేరి...

## ముదిరాజ్ సంఘం నేతలకు TRP నేతల ఆహ్వానం



**మొగుల్లపల్లి, నేటిధాత్రి:** రాజ్యాధికారమే ధ్యేయంగా ముదిరాజ్ సమాజాన్ని ఏకం చేసేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కార్యాచరణ ఊపందుకుంది. మొగుళ్ళపల్లి TRP మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య గారి గృహంలో పరామర్శించి, వచ్చే నెలలో భువనగిరిలో జరగనున్న కీలక మహాసభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.

**జూలై 5న భువనగిరిలో మహాసభ.....** యాద్రి-భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరిలో జూలై 5, శనివారం సాయంత్రం 4:30 గంటలకు ఈ సభ జరగనుంది. రాజ్యాధికారమే లక్ష్యం అనే నినాదంతో ఈ సభను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బోనగిరి రాజేష్ మాట్లాడుతూ, "రాజ్యాధికారం సాధనే మన అందరి ప్రధాన లక్ష్యం. భువనగిరి సభ దానికోసం మోగించే సమరభేరి. ప్రతి ఒక్కరూ కుటుంబాలతో సహా హాజరై మన బలం ఏమిటో చాటాలి" అని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య ఆహ్వానాన్ని స్వీకరించారు. సభను విజయవంతం చేయడానికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా నలుమూల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి సభను చారిత్రాత్మకంగా, విజయవంతంగా నిర్వహించాలని నేతలు కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కీర్తి రెడ్డి.



**చిట్యాల, నేటిధాత్రి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఒడిదల గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉడుత వనక్క, చంద్రమౌళి దంపతుల పుత్రుడైన శివకుమార్, జ్యోతి, వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి గారు కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీదర్ రెడ్డి బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి రావుల రాకేష్ బూత్ అధ్యక్షులు ముఖ్యర మహేందర్ పరకాల రఘు చేరాలు గుండ కుమార్ రాకమ్ శ్రావణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మశ్రీ చంద్రమౌళి గురుస్వామికి ఘన నివాళులు

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు





**నర్సంపేట, నేటిధాత్రి:** తెలుగు రాష్ట్రాల్లో అయ్యప్పస్వామి ప్రచార కర్త,ఏపీ తిరుపతి జీవకోటి అయ్యప్పస్వామి అష్టాదశ దేవాలయం రూపకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ ఎన్. చంద్రమౌళి గురుస్వామి ఇటీవల అకాల మరణం చెందారు. కాగా చంద్రమౌళి గురుస్వామి కుమారుడు డాక్టర్ వెంకటేష్ శర్మ గురుస్వామి నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణం నుండి కొన్ని ఏండ్ల పాటు ప్రధాన అర్చకులుగా సేవలందించారు.

ఈ నేపథ్యంలో నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం బ్రహ్మశ్రీ డాక్టర్ ఎస్. చంద్రమౌళి గురుస్వామి చిత్రపటానికి స్మృత్యాంజలికార్యక్రమం ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అధ్యాత్మిక భజనలు చేసారు. ఈ సందర్భంగా మాధవశంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అనేక అయ్యప్పస్వామి దేవాలయాల్లో సేవలందించిన బ్రహ్మశ్రీ చంద్రమౌళి మరణం భక్తులకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గురుస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుమారు 1,200 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సైఫా సురేష్, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్, నందయ్య, ఇరుకుల్ల వీరలింగం, మిడిదొడ్డి బాబురావు, నాళం విజయ్‌కుమార్, గందే సంజీవరావు, పబ్బ రమేష్, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆకుల ప్రభాకర్, గురుస్వాములు, బోట్ల నాగరాజు, అనిల్ మహేంద్ర, కళ్యాణ్ రాముడు, శ్రీనివాసులు, రంగనాథ్, సురేష్ బృందం, మేనేజర్ దేశి రాము తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాక కోసం వేచి చూసిన బీజేపీ నేతలు.. ఖాళీ కుర్చీకి వినతిపత్రం



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోనెలకొన్న సమస్యలపై బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఆసుపత్రిని సందర్శించిన బీజేపీ నాయకులు స్థానిక ఇన్చార్జ్ డాక్టర్ కిరణ్ను కలిసేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులో లేకపోవడంతో నిరసనగా ఖాళీ కుర్చీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు పూల సంతోష్ మాట్లాడుతూ.. స్థానిక ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని విమర్శించారు. వైద్యులు, సిబ్బంది మందుల కొరత, పారిశుద్ధ్య లోపం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధీర్ బండారి, కృష్ణారెడ్డి, బీజేపీ కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, అరుణ్ కుమార్, విశ్వనాథ్ యాదవ్, సోమ అనిల్, పాలింకర్ సంతోష్, నరేష్ పాటిల్, బండి వెంకట్, రాయిపల్లి సునీల్, సురేష్, పూరి శివ, పూజ, శ్రీకాంత్, మహేష్ ముదిరాజ్, మంజునాథ్, చందు, అబ్బర్, దిల్దర్, రాజ్కుమార్, చరణ్, డీకే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2 నుంచి 4 వరకు కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్



**హనుమకొండ, నేటిధాత్రి:** గుండె సంబంధిత వ్యాధుల ను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించాలనే లక్ష్యంతో అపోలో ఎన్ ఎస్ ఆర్ హాస్పటల్ వరంగల్ ఆధ్వర్యంలో జూలై 2, 2026 నుండి జూలై 4, 2026 వరకు ప్రత్యేక కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ కన్స ల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. ఎం. ఫణీంద్ర రోగులను పరీక్షించి వైద్య సలహాలు అందించనున్నారు. ఈ సందర్భంగా గుండె సం బంధిత సమస్యలతో బాధ పడుతున్న వారికి ఉచిత కన్సల్టేషన్ పాటుఈసిజి మరియు 2డి ఎకో పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహి స్తారుక్యాంప్‌లో గుర్తించిన అవసరమైన ఇన్వెస్టిగేషన్స్‌పై 50% వరకు ప్రత్యేక రాయితీ అందించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. శిబిరం 2 జూలై 2026 నుండి 4 జూలై 2026 వరకు సమ యం: ఉదయం 10:00 గంట ల నుండి సాయంత్రం 4:00 గంటల వరకుస్థలం: Apollo Reach NSR Hospitals, కొత్తపేట క్రాస్ రోడ్స్, ఆరేపల్లి, వరంగల్ -- 506006గుండె నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె దడ, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వి ని యోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు. సంప్రదించు ఫోన్ నెంబర్ 9459875555.

# ఓటర్ ఎన్యూమరేషన్ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** ఓటర్ ఎన్యూమరేషన్ (ఎస్ఐఆర్) ఫారాలు నింపడంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 9, 10 వార్డుల పరిధిలోని 171, 172 పోలింగ్ బూత్‌ల ఓటర్ల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ తెలిపారు. సంజయ్‌నగర్ పాఠశాల సమీపంలో నాలుగు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అవగాహన కల్పించిన సిబ్బందితో ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలు నింపించనున్నట్లు చెప్పారు. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫారాలు నింపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ రమతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం,లోని ఒడితల గ్రామ వాస్తవ్యులు ఉడుత వనక్క - చంద్రమౌళి గార్ల కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన వధూ వరులను ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై హమాలీ చార్జీల భారం తొలగించండి



**నడికూడ, నేటిధాత్రి:** రైతులపై హమాలీ లోడింగ్, అన్ లోడింగ్ చార్జీల భారం తగ్గించి,మార్కెట్ కమిటీ ద్వారా అట్టి చార్జీలను చెల్లించే విధానం అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు కోరారు. తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎర్ర ప్రియాంక మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బండి జనార్ధన్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మార్కెట్ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్ కు వచ్చే రైతులపై చార్జీల పేరుతో అదనపు భారం పడుతుందన్నారు. ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు పెరిగి, గిట్టుబాటు ధరలు రాక ఇబ్బందులు పడుతున్న రైతులపై హమాలీ ఖర్చులు మోపడం మరింత భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు స్పందించి రైతులపై చార్జీల భారం పడకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, నాయకులు నాగుర్ల రాజీరు, ఎర్రబెల్లి రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా అక్క మెంటర్‌షిప్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ టీచింగ్ ఇంటర్న్‌షిప్



**హనుమకొండ, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అన్నా అక్క మెంటర్‌షిప్ -- కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), వడ్డేపల్లి విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్న్‌షిప్‌ను ప్రారంభించారు. కళాశాల నుండి 462 మంది విద్యార్థినులు హనుమకొండ జిల్లాలోని 19 ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించబడి, విద్యార్థులకు కృత్రిమ మేధస్సు , డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక నైపుణ్యాలు మరియు డిజిటల్ లెర్నింగ్ అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ పరిజ్ఞానం పెంపొందించడంతో పాటు కళాశాల విద్యార్థినులకు బోధనా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యత పెంపొందే అవకాశాలు లభిస్తాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, విద్యార్థినులు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల నోడల్ అధికారులు డా. బి. మాధవి, డా. బి. స్వర్ణలత మరియు డా. పి. రాజిరెడ్డి సమన్వయం చేస్తున్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# వ్యాపార పరంగా చూడకు శీడ ప్రజలకు డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రవేట్ ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే మేగారెడ్డి...



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణంలోని పాత యూకో బ్యాంక్ లైన్‌లో డాక్టర్ బంగారయ్య నూతనంగా నిర్మించిన ప్రపంచ్ ఆసుపత్రిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారులిఈ సందర్భంగా ఎమ్మెల్యే మేగారెడ్డి మాట్లాడుతూ వనపర్తి టౌన్ వివిధ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను వ్యాపార పర శీగా కాకుండా మానవత్వంతో వైద్యం అందించాలని డాక్టర్ బంగారయ్య కు సూచించారు ఎమ్మెల్యే వెంట వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు బి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదిరె రాములు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎస్ ఎల్ ఎన్ మీడిదొడ్డి రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

# జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జి.గ్రా.అ. సంస్థ కార్యాలయము జగిత్యాల జిల్లా



**జగిత్యాల, నేటిధాత్రి:** శ్రీ ధర్మపురి అర్వింద్ , లోకసభ సభ్యులు, నిజామాబాద్ పార్ల మెంటరీ నియోజక వర్గం చైర్మన్ జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ (దిశ) కమిటీ ఆద్వర్యంలో నిర్వహించబడు జగిత్యాల జిల్లా సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశమును తేది: 03.07.2026 రోజున ఉదయం గం.10.00ని.లకు సమీకృత జిల్లా కార్యాలయ ముల భవన సముదాయము (కలెక్టరేట్) సమావేశహాల్, జగిత్యాల నందు నిర్వహించబడును. ఇట్టి సమావేశమునకు ముఖ్య అతిధిగా శ్రీ బండి సంజయ్ కుమార్, లోకసభ సభ్యులు కరీంనగర్ పార్ల మెంటరీ నియోజక వర్గం, శ్రీ గడ్డం వంశీకృష్ణ , పార్లమెంట్ సభ్యులు, పెద్దపల్లి నియోజక వర్గం. శ్రీ డి. దామోదర్ రావు, పారమెంట్ సభ్నులు (రాజసభ), జిల్లా మంత్రి వర్యులు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ ట్రాన్స్ జెండర్ల, సాధికారత శాఖ, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము, గౌరవ శాసన సభ్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,శాసన సభ్యులు ధర్మపురి నియోజక వర్గం, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము, శ్రీ ఆది శ్రీనివాస్ శాసన సభ్యులు వేములవాడ నియోజక వర్గం, ప్రభుత్వ విప్ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము, శ్రీ టి. భాను ప్రసాద్ రావు, గౌరవ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా, శ్రీ అంజిరెడ్డి చిన్నమైల్, పట్టభద్రుల శాసన మండలి సభ్యులు (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) జిల్లా, శ్రీ ఎల్. రమణ, గౌరవ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, శ్రీ మల్క కొమురయ్య , గౌరవ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు, (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) జిల్లా, డా!! శ్రీ ఎం. సంజయ్ కూమార్, శాసన సభ్యులు జగిత్యాల నియోజక వర్గం, శ్రీ కల్వకుంట్ల సంజయ్ , శాసన సభ్యులు కోరుట్ల నియోజక వర్గం, శ్రీ మేడిపల్లి సత్యం శాసన సభ్యులు చొప్పదండి నియోజక వర్గం, జగిత్యాల జిల్లా అధికారులు హాజరగుదురు.

# ఝరాసంగం & కోహిర్ మండలాల్లో ఓటర్ లిస్టు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, నేటిదాత్రి:** నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ లిస్టు సవరణ ( ఎస్ఐఆర్ ) కార్యక్రమాన్ని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి ఎంపీపీ సంగమేశ్వర్,సీనియర్ నాయకులు కలీమ్,యువ నాయకులు కొనింటి మిథున్ రాజ్ , నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను బీఎల్ఓలు, బీఎల్ఏలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సవరణ ప్రక్రియను నిర్వహించాలని కోరారు. అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు ( బిఎల్ఏ , ఎస్ ) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని, ఓటరు జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన చిట్యాల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ సుజాతల దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాల పెల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గంగాధర్ రవీ, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమారు, మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య కాంగ్రెస్ నాయకులు,బుర్ర శ్రీనివాసు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సౌకర్యంగా పండ్ల మార్కెట్ నిర్మాణం చేపట్టాలి

**తెలంగాణ రైతు సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు నాయకుల డిమాండ్.....పండ్ల మార్కెట్ ను 30 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించాల్సిన అవసరం ఉంది.**



**ఎనుమాముల, నేటిధాత్రి:** ఈరోజు వరంగల్ నగరంలోని తెలంగాణ అబ్బని కుంట రైతు భవనంలో సంఘ రాష్ట్ర కన్వీనరు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన రైతు ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది .పండ్ల మార్కెట్ నిర్మాణం, రైతులకు ఉపయోగంగా ఉండేవిధంగా నిర్మించాలని రైతు సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రానికే రెండవ అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ లక్ష్మీపురం పండ్ల మార్కెట్ నాలుగు సంవత్సరాల క్రిందట కూలగొట్టి ఈరోజు వరకు పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం వలన రైతులు పండించిన పండ్లను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని పరిస్థితిలో ఉ ంటున్నారన్నారు. పండ్ల కమిషన్ వ్యాపారస్తులు నగరంలో వారికి వీలైన చోట్ల షాపులను అద్దెలకు తీసుకొని నడుపుకుంటున్నారు ఇప్పటికే 9 కోట్లు ఖర్చు పెట్టి మార్కెట్ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. పండ్ల మార్కెట్ నిర్మాణం అనేది 20 నుంచి 30 ఎకరాల విస్తీర్ణంతో నిర్మించవలసిన అవసరం ఉంది ఈ మార్కెట్ కు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి అన్ని రకాల పండ్లు ఈ మార్కెట్ కు దిగుమతి అవుతాయి అలాంటిది నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి లక్ష్మీపురం మార్కెట్ రిటైల్ గా అమ్ముకోవడానికి మాత్రమే ఈ మార్కెట్ పని చేస్తుంది. కానీ పూర్తిస్థాయి పండ్లను రైతులు తీసుకొచ్చినప్పుడు వాహనాలు లోపలికి రావడం గానీ పెద్ద ఎత్తున వ్యాపారం నడవాలంటే నగరాన్ని ఆనుకొని 20 నుంచి 30 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి పండ్ల మార్కెట్ ను నిర్మించినప్పుడు మాత్రమే పూర్తిస్థాయి మార్కెట్ గా కొనసాగుతుందని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కొంగ వీరస్వామి ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క మొగిలి, ఏ ఐ కె ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ ఏఐకేఎస్ జిల్లా కన్వీనర్ భాస్కర్, ఓదెల రాజయ్య, ప్రజా సంఘాల నాయకులు సోమ రామ్మూర్తి, నున్న అప్పారావు, గాద్దే ఊరటి హంసల్ రెడ్డి, సిరుల రవీందర్, బుచ్చిరెడ్డి, బొల్లు ఎల్లయ్య, లడే మోహన్ రావు, బరపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఏర్పాటు.....** కార్యక్రమ నిర్వహణకు కన్వీనర్ గా సోమిడి శ్రీనివాస్ ను ఎన్నుకొని 11 మందితో కమిటీని ఏర్పాటు చేశారు

**ఈ క్రింది తీర్మానాలు చేశారు:** 1) వరంగల్ లో నూతన పండ్ల మార్కెట్ పూర్తిస్థాయిలో రైతులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. 2) వరంగల్ సిటీని ఆనుకొని 20 నుండి 30 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి పూర్తిస్థాయి మార్కెట్ ను నిర్మించాలి. 3) రైతులు పండ్లను నిలువ చేసుకునే విధంగా కోల్డ్ స్టోరేజ్ ను ప్రభుత్వం నిర్మాణం చేపట్టాలి.

# జాతీయ రహదారులు ఎన్ హెచ్ 563 & 63 పనులు వేగవంతం చేయాలి

**ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**



**జగిత్యాల, నేటిధాత్రి:** తెలంగాణ రవాణా, రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ సెక్రటరియేట్ నుండి ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్ హెచ్ 563 జగిత్యాల నుండి కరీంనగర్, ఎన్ హెచ్ 63 ఆర్మూర్ నుండి మంచిర్యాల వరకు పనుల వేగవంతం కోసం కరీంనగర్, జగిత్యాల జిల్లా కలెక్టర్లతో ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవో కోరుట్ల మెట్ పెల్లి ఓ జగిత్యాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండపల్లి గ్రామంలో మహిళా గ్రామసభ...!



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో. మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు గ్రామపంచాయతీలను ఎంపిక చేయగా మశీ దే పల్లి. గ్రామం ఒకటి గ్రామంలోని సర్పంచ్ గాధగోని సాగర్ అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగిందని. మహిళా సాదరికత విద్య ఉపాధి నిర్ణయాలతో సమాన భాగ్యస్వామ్యం స్త్రీ పురుష భేద. భవా నిర్మూలన సామాజిక ఆర్థిక రాజకీయ స్వాశీ వంబలన దిశగా. మహిళల అభివృద్ధి కోసం మహిళల అభివృద్ధి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద మన గ్రామాన్ని ఎంపిక చేయడం హర్షనీయమని తెలుపుతూ బాలసభ నిర్వహించి పిల్లల సమస్యలను తెలుసుకోవడం జరిగిందని. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి పలు సూచనలు తెలియజేస్తూ. పైలెట్ ప్రాజెక్టు కింద మండేపల్లి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ. మహిళల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ. మహిళ సాదరికత లక్ష్యంగా ఇటువంటి గ్రామసభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్. ఉప సర్పంచ్ సందీప్. వార్డు సభ్యులు ప్రభు దాస్. ప్రతాప్ రెడ్డి. రేవతి. రేణుక. శ్రీవాణి. మల్లమ్మ. దేవదాస్. మల్లేశం. మహిళా మండల అధ్యక్షురాలు హరికా రెడ్డి. ముందు ప్రశాంత్. కరోబార్ లచ్చిరెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య. వివో అధ్యక్షుడు విజయ. హరిత. శ్రీను. వాసు. మహిళలు మహిళ గ్రూప్ సంఘాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి రూ.70 వేల ఆర్థిక సాయం

**కాశీబుగ్గలో క్లాస్‌మేట్స్, మిత్రుల మానవత్వం**



**కాశీబుగ్గ, నేటిధాత్రి:** వరంగల్ కాశీబుగ్గ 20వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జక్కి అశోక్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అశోక్ దళిత బంధు పథకం ద్వారా సిమెంట్ దుకాణాన్ని నిర్వహించేవారు. వ్యాపారంలో అప్పుల భారంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. అశోక్ కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు, క్లాస్‌మేట్స్ కలిసి రూ.70 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి తోడుగా ఉంటామని, అవసరమైన సహకారం అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా వేణు, గోరంటల మనోహర్, ఓనీ భాస్కర్, పిట్ట గోపి, రంగు రవి, శరత్ రాజు, కేసీ రాజు, టీపీ రామ్, శ్రీనివాస్, రాము, మాజీ కార్పొరేటర్ గుండేటి దూపం సంపత్, ఊరుగొండ రవీందర్, గుర్రపు రామకృష్ణ, చిలుపురి సత్యనారాయణ, ఓని చక్రపాణి, చిమ్మని గోపి, తోట బాలరాజు, దేవర ప్రసాద్, జంగాలపల్లి రాజు, బొచ్చు మహేష్, ప్రజాప్రతినిధులు, కాశీబుగ్గ మిత్రబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో 34.5 కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్, ఒకరు పరారీ



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 34.5 కిలోల ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. స్పెషల్ ఆపరేషన్ టీమ్ కుత్బుల్లాపూర్, అమీన్‌పూర్ పోలీసులు సంయుక్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రానికి చెందిన OD30A7774 నంబర్ గల బొలెరో పికప్ వాహనాన్ని తనిఖీ చేయగా, చేపల డబ్బాల కింద రెండు మూటల్లో తరలిస్తున్న 34.5 కిలోల ఎండు గంజాయి బయటపడిందని, పోలీసులు ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లాకు చెందిన సుమిత్ బిపారి (25), బాబుల్ మండల్ (29)లను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు సూక్‌దేవ్ సింగ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 34.5 కిలోల ఎండు గంజాయి, బొలెరో పికప్ వాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అమీన్‌పూర్ సీఐ నరేష్ తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలుకొనసాగుతున్నాయని, ఈ కేసుకు సంబంధించి ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాల్లోనూ విచారణ చేపట్టనున్నట్లు, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని సీఐ నరేష్ పేర్కొన్నారు. ఇప్పటివరకు అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయికి సంబంధించిన 10 కేసులు నమోదు చేసి, 22 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌రావు, ఎస్ఓటీ కుత్బుల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్ రెడ్డి, ఎస్ఐ రాజేష్, పోలీసు సిబ్బంది దస్తప్ప, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి.**







**జగిత్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా మెట్ పెల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్‌తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ప్రహరీ, రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మెట్ పెల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ( ఎస్ ఐ ఆర్ ) నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు కల్పించాలని సూచించారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీఓలు నరసింహారావు, జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) సుజాత, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల పీఆర్పీ నిలుపుదలను వెంటనే ఎత్తివేయాలి

**రిలే నిరాహార దీక్షకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య సంఘీభావం**



**జైపూర్, నేటిధాత్రి:** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్‌టీపీపీ), జైపూర్ ఏరియాలో సింగరేణి అధికారులకు సంబంధించిన పనితీరు ఆధారిత ప్రోత్సాహక వేతనం (పీఆర్పీ) నిలుపుదలను వ్యతిరేకిస్తూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య వ్యవస్థాపక కన్వీనర్ కేంగర్ల మల్లన్న సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు ప్రతిరోజూ 12 నుంచి 14 గంటలపాటు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి అధికారులకు రావాల్సిన పీఆర్పీ బకాయిలను నిలిపివేయడం సమంజసం కాదని, వారి న్యాయమైన హక్కులను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. సంస్థకు వెన్నెముకలా నిలుస్తున్న అధికారులను తమ సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టే పరిస్థితి ఏర్పడడం విచారకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అధికారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, పీఆర్పీ నిలుపుదలను ఎత్తివేసి బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి అభివృద్ధి కోసం అధికారులు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగుల మోహన్ రావు, దొడ్ల సతీష్, బండి రవీంద్ర తదితరులు పాల్గొని అధికారుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్లపల్లి: నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని బద్దంపల్లి గ్రామానికి చెందిన బద్దం తిరుపరెడ్డి కుమారుని వివాహానికి హాజరైనారు ఎల్లారెడ్డిపల్లి ఫంక్షన్ హాల్ లో గురువారం వైభవంగా జరిగిన వివాహాది శుభకార్యంలో స్థానిక ఎమ్మెల్యే లిగండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నూతన వధూవరులను కలిసి , శుభాశీస్సులు అందించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు జిల్లా నాయకులు దండ వెంకటేశ్వర రెడ్డి తక్కలపల్లి రాజు మొగులపల్లి కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు క్యాథరాజు రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన జంటను అభినందించారు.

# యువత సమాజ సేవలో ముందుండాలి




**గుండాల, నేటిధాత్రి:** యువత సమాజ సేవలో ముందుండాలని సాటివారికి సాయపడాలని గ్రామాల అభివృద్ధికి గ్రామ స్వరాజ్యం కై కృషి చేయాలని జిల్లా యువజన సంఘాల అధికారి సిహెచ్ రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి యువజన సంఘాల ఏర్పాటు ఆవశ్యకత గురించి వివరించారు. యువజన సంఘంగా యువత ఏర్పడాలని తద్వారా ప్రజల అభివృద్ధి కోసం సమాజంలోని అంతరాలను రూపుమాపడానికి ప్రయత్నించాలని తన సహకారం యువతకు ఉంటుందని పేర్కొన్నారు. యువజన సంఘం నమోదు చేసుకోవడానికి నవ చైతన్య యూత్ నాయకులు కందుకూరి సంతోష్ 9177075070ను సంప్రదించాలని తెలిపారు.

# సీఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలి



**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు....**

**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలోని రైస్ మిల్లర్లు 2025-26 రబీ సీజన్ సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మ రావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ప్రస్తుత రబీ సీజన్ సంబంధిత సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని, 2024-25 రబీ, 2025-26 ఖరీఫ్ సీజన్ల సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ కార్యాచరణ రూపొందించాలని, మిషన్ కె 100 లో భాగంగా సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15 వ తేదీలోగా ధాన్యం వేలానికి సంబంధించిన బకాయిలను 100 శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు సందర్శన



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన. సి. డి .పి .ఓ. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ. అంగన్వాడి పిల్లలకు ఇటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు వివరిస్తూ. పిల్లల ఎత్తు బరువు జబ్బు చుట్టుకొలతలను పరిశీలించి తేడా ఉంటే వాటి వివరాలు నివేదిక తీసుకున్నారని. సంబంధిత అంగన్వాడీ టీచర్ కు ఎటువంటి తేడా అనిపించిన వివరాలను నివేదిక నమ్మతిత అధికారులకు అందించాలని. ఎలా జాగ్రత్తగా పెరుగుదలను నమోదు చేయాలని. అక్కడ గ్రోత్ మానిటరింగ్ పరికరాలు సరిగా పనిచేస్తున్న లేనిది తెలుసుకోవడం జరిగిందని. పిల్లలకు సంబంధించి స్పష్టమైన పోషక. ఆహారాలు అందజేయాలని. లోప పోషణ. (SAM.MAM.SUW). ఉన్న పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని. తల్లులకు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డు గురించి మరియు జలమృతం ప్లస్ గురించి వివరిస్తూ. పౌష్టిక ఆహారం తీసుకోవాలని. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి టీచర్లకు వివరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఇట్టి కార్యక్రమంలో. జణూా. ఉమారాణి. అంగన్వాడి టీచర్లు ఆయాలు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

**సంప్రదించవలసిన చిరునామా..**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




# మహిళ పాలనలోనే మహిళలకు రక్షణ కరువు



## తృణమూల్ పాలనలో పశ్చిమబెంగాల్‌లో పెద్ద సంఖ్యలో మహిళలు అదృశ్యం









- కనీసం కేసులు నమోదు చేసి విచారణ జరిపిన కేసులు చాలా తక్కువ
- వీటిపై విచారణ జరుపుతున్న సువేందు ప్రభుత్వం
- దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడులో మిస్సింగ్ కేసులు తక్కువ
- ఈశాన్య రాష్ట్రాలు మహిళల భద్రత విషయంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శం
- మాతృస్వామ్యమే ప్రధాన కారణం
- కొత్తవారిపై మహిళా సంఘాల గట్టి నిఘా

టార్చ్ బేరర్‌లుగా మహిళలు



## నాగాలాండ్, లక్షద్వీప్, అరుణాచల్ ప్రదేశ్‌లు మహిళలకు సురక్షిత ప్రాంతాలు

### తమిళనాడులో తక్కువ

ఇక దక్షిణ భారతదేశంలోని పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడు లో మహిళలు, బాలికలపై జరిగే నేరాలు మిస్సింగ్ కేసుల రేటు (జనాభా నిష్పత్తి ప్రకారం) చాలా తక్కువగా ఉందని ఎన్‌సీఆర్‌బీ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలలో (ఉదాహరణకు హర్యానా, పంజాబ్) లింగ నిష్పత్తి తక్కువగా ఉండటం వల్ల, పెళ్లిళ్ల కోసం బాలికల కొరత ఉంది. దళారులు పేద కుటుంబాలలోని బాలికలకు పెళ్లి చేస్తామని నమ్మించి, ఎక్కువ డబ్బుకు ఇతర రాష్ట్రాల వ్యక్తులకు విక్రయిస్తుంటారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని బాలికలను లక్ష్యంగా చేసుకుని ద ళారులు మోసగిస్తారు. నగరాల్లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామని, చదువు చెప్పిస్తామని నమ్మించి తల్లిదండ్రులను ఒప్పించి బాలికలను తీసుకువెళ్లి ఆ తర్వాత అదఅశ్యం చేస్తారు. ఆధునిక కాలంలో సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్) ద్వారా పరిచయమైన వ్యక్తుల మాయమాటలు నమ్మి ఇళ్లను వదిలి వెళ్ళిపోయే బాలికల సంఖ్య పెరుగుతోంది. ఇలా వెళ్లిన వారిలో చాలా మంది ఆ తర్వాత సైబర్ నేరగాళ్లు లేదా అక్రమ రవాణా దారుల చేతుల్లో చిక్కి మోసపోతున్నారు. కుటుంబంలో వేధింపులు, తల్లిదండ్రుల గొడవలు, చదువుకోవాలనే ఒత్తిడి లేదా మానసిక సమస్యల వల్ల కొందరు బాలికలు స్వచ్ఛందంగా ఇళ్ల నుండి పారిపోతున్నారు. అలా పారిపోయిన వారు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో దళారుల చేతికి చిక్కి శాశ్వతంగా అదఅశ్యమవుతున్నారు. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలకు అంతర్జాతీయ సరిహద్దులు (బంగ్లాదేశ్, నేపాల్) దగ్గరగా ఉండటం వల్ల, ఇక్కడి నుండి బాలికలను సులభంగా సరిహద్దులు దాటించి అక్రమ రవాణా చేస్తున్నారు. దీనివల్ల వారిని తిరిగి గుర్తించడం పోలీసులకు సవాలుగా మారుతోంది. ఈ సమస్యలను అరికట్టడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 'ఆపరేషన్ ముస్కాన్' మరియు 'ట్రాక్ చైల్డ్ పోర్టల్' వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

### ఈశాన్య రాష్ట్రాల్లో అత్యల్పం

బాలికలు, మహిళల అదఅశ్యంకేసులు అత్యల్పంగా నమోదవుతున్న రాష్ట్రాలలో ఈశాన్య భారత రాష్ట్రమైన నాగాలాండ్ మరియు కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ మొదటి వరుసలో ఉన్నాయి. మనదేశంలో మహిళలు మరియు బాలికలకు అత్యంత సురక్షితమైన రాష్ట్రాలుగా నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్లు నిలుస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, త్రిపురల్లో కూడా మిస్సింగ్ మరియు మానవ అక్రమ రవాణా కేసులు దేశంలోని మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే చాలా తక్కువగా వుండటం గమనార్హం. గోవా చిన్న రాష్ట్రం కావడం, నిఘా ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడ కూడా బాలికలు అదఅశ్యమయ్యే కేసుల సంఖ్య చాలా తక్కువ. కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ దేశంలోనే అత్యంత సురక్షితమైన ప్రాంతంగా పరిగణించబడుతోంది. ఇక్కడ బాలికల మిస్సింగ్ కేసులు దాదాపు సున్నా గా నమోదవుతున్నాయి. దాద్రా నగర్ హవేలీ మరియు డామన్ డయ్యూల్లో కూడా మిస్సింగ్ కేసుల సంఖ్య అత్యల్పంగా వుంటోంది.

### గిరిజన సంస్కృతిలో మహిళలకు గౌరవం, రక్షణ

ఈశాన్య రాష్ట్రాలలోని గిరిజన సంస్కఅతిలో మహిళలకు, బాలికలకు సమాజంలో అత్యున్నత గౌరవం, రక్షణ లభిస్తాయి. లక్షద్వీప్, నాగాలాండ్ వంటి ప్రాంతాలలో జనాభా తక్కువగా ఉండ టం వల్ల క్రైమ్ రేటు తక్కువగా ఉంటుంది. అపరిచిత వ్యక్తుల నడవడికలపై స్థానిక సంఘాలు మరియు పోలీసులు గట్టి నిఘా ఉంచుతారు. ఈశాన్య రాష్ట్రాలలో బాలికలు,మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా ఎలాంటి విడిగా "సామాజిక చట్టాలు" అమల్లో లేవు. దేశవ్యాప్తంగా అమలులో ఉండే భారతీయ న్యాయ సంహిత (బీజేఎస్), పోక్సో చట్టం, మరియు మానవ అక్రమ రవాణా నిరోధక చట్టాలే అక్కడ కూడా వర్తిస్తాయి. అయితే, భారత రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక వెసులుబాట్లు మరియు అక్కడ శతాబ్దాలుగా వస్తున్న గిరిజన సాంప్రదా యాలు, సామాజిక వ్యవస్థలు బాలికలకు ఒక బలమైన రక్షణ కవచంగా నిలుస్తున్నాయి. రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ప్రకారం అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం రాష్ట్రాల్లో 'అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్స్' (స్వయంప్రతిపత్తి గల జిల్లా మండళ్ళు) ఉన్నాయి. అలాగే ఆర్టికల్ 371ఎ (నాగాలాండ్), ఆర్టికల్ 371జి (మిజోరాం) ప్రకారం వారి సాంప్రదాయ చట్టాలకు ప్రత్యేక రక్షణ ఉంది. ఈ కౌన్సిల్స్ స్థానిక గిరిజన ఆచారాలు, సామాజిక భద్రత మరియు వివాహ వ్యవస్థలపై సొంతంగా నియమాలను రూపొందించుకుం టాయి. బయటి వ్యక్తులు వచ్చి స్థానిక బాలికలను మోసం చేయడం లేదా అక్ర మ రవాణా చేయడాన్ని ఈ స్థానిక కౌన్సిల్స్ అత్యంత కఠినంగా శిక్షిస్తాయి. మేఘాలయలోని ఖాసీ, మరియు జైంతియా వంటి గిరిజన తెగలలో మాతఅస్వామ్య వ్యవస్థ అమలులో ఉంది. ఇక్కడ కుటుంబ ఆస్తి హక్కులు, వంశ నామం తల్లి నుండి కుమార్తెకు సంక్రమిస్తాయి. సమాజంలో ఆడపిల్ల పుట్టడాన్ని ఒక గొప్ప వరంగా భావిస్తారు. కుటుంబంలో సమాజంలో నిర్ణయాధికారం మ హిళలకే ఎక్కువగా ఉండటం వల్ల, బాలికలపై వివక్ష లేదా భ్రూణహత్యలు ఇక్కడ అస్సలు ఉండవు. ఈశాన్య రాష్ట్రాలలో ప్రభుత్వ పోలీసుల కంటే స్థానిక గిరిజన సంఘాలు, మహిళా సంఘాల నిఘా చాలా బలంగా ఉంటుంది. ఉదాహరణకు, నాగాలాండ్లోని 'నాగా మదర్స్ అసోసియేషన్ (ఎన్‌ఎంఏ) లేదా మణిపూర్లోని 'మీరా పైబీస్' (టార్చ్ బేరర్స్) వంటి మహిళా గ్రూపులు సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. గ్రామంలోకి వచ్చే ప్రతీ అపరిచిత వ్యక్తిపై, అనుమానాస్పద కదలికలపై వీరు నిఘా ఉంచుతారు. దీనివల్ల బాలికలను కిడ్నాప్ చేయడం లేదా మానవ అక్రమ రవాణా చేయడం దళారులకు దాదాపు అసాధ్యం అవుతుంది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరాం, మరియు మణిపూర్ రాష్ట్రాలలో ఇన్నర్ లైన్ పర్మిట్ (ఐఎల్పీ) వ్యవస్థ అమలులో ఉంది. దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు ఈ ప్రాంతాలలోకి ప్రవేశించాలంటే ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. దీనివల్ల నేరగాళ్లు, మానవ అక్రమ రవాణా చేసే దళారులు ఈ రాష్ట్రాల్లోకి సులభంగా చొరబడలేరు. ఒకవేళ వచ్చినా వారి పూర్తి వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో ఉంటాయి. ఈ రకమైన భౌగోళిక, సాంప్రదాయ మరియు సామాజిక రక్షణల వల్లే ఈశాన్య రాష్ట్రాలలో బాలికలు అదఅశ్యమయ్యే కేసుల సంఖ్య దేశంలోనే అత్యల్పంగా ఉంది. నాగా మదర్స్ అసోసియేషన్ (ఎన్ ఎంఏ) నాగాలాండ్లో శాంతి స్థాపన, మానవ హక్కుల రక్షణ మరియు సామాజిక సంస్కరణల కోసం ఏర్పాటైన అత్యంత శక్తివంతమైన మహిళా స్వచ్ఛంద సంస్థ. 1984లో కోహిమాలో ప్రారంభమైన ఈ సంస్థ, ఈశాన్య భారతదేశంలో మహిళలు మరియు బాలికల రక్షణ కోసం అనేక చారిత్రాత్మక పోరాటాలు చేసింది. 1980ల కాలంలో నాగాలాండ్లో యువత మత్తుపదార్థా లు, మద్యానికి బానిసలై ప్రాణాలు కోల్పోతుండేవారు. ఎన్ ఎంఏ మహిళలు వీధుల్లోకి వచ్చి, మత్తుపదార్థాల విక్రయాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించారు. దీని ఫలితంగానే 1989లో నాగాలాండ్ ప్రభుత్వం రాష్ట్రంలో పూర్తి మద్యపాన నిషేధ చట్టాన్ని తీసుకువచ్చింది. నాగాలాండ్ లో దశాబ్దా లుగా సాగుతున్న ఉగ్రవాదం, వివిధ నాగా తెగల మధ్య అంతర్గత ఘర్షణల వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. "రక్తపాతం ఇక చాలు" (షెడ్ నో మోర్ బ్లడ్) అనే నినాదంతో ఎన్ ఎంఏ తల్లులు సాయుధ గ్రూపుల నేతలను నేరుగా కలిసి, చర్చల ద్వారా శాంతిని నెలకొల్పేలా ఒత్తిడి తెచ్చారు. ప్రభు త్వం మరియు నాగా తిరుగుబాటుదారుల మధ్య ఒక వారధిగా నిలిచారు. సాయుధ దళాల ప్ర త్యేక అధికారాల చట్టం (ఏఎఫ్ ఎస్పీఏ) కింద జరిగే మానవ హక్కుల ఉల్లంఘనలపై ఎన్ ఎంఏ నిరంతరం గళమెత్తింది. నాగాలాండ్ సాంప్రదాయ గిరిజన చట్టాల ప్రకారం మహిళలకు రాజకీయాలలో స్థానం దక్కేది కాదు. స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు 33% రిజర్వేషన్లు క ల్పించాలని కోరుతూ ఎన్ ఎంఏ సుప్రీంకోర్టు వరకు వెళ్లి సుదీర్ఘ చట్టపరమైన పోరాటం చేసింది. ఇది రాష్ట్రంలో మహిళల రాజకీయ సాధికారతకు బాటలు వేసింది. మీరా పైబీస్ అనేది మణి పూర్లో మహిళలు నడిపిస్తున్న అత్యంత శక్తివంతమైన సామాజిక ఉద్యమం. మణిపురి భాషలో 'మీరా పైబీస్' అంటే "టార్చ్ బేరర్స్" (దివిటీలు పట్టిన మహిళలు) అని అర్థం. 1970ల చివర లో ప్రారంభమైన ఈ ఉద్యమం, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు మానవ హక్కుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. 1970లలో మణిపూర్లో మద్యపానం, మత్తుపదార్థాల వాడ కం మితిమీరి పోవడంతో, దీనిని అరికట్టడానికి మైతేయ్ తెగకు చెందిన సాధారణ గఅహిణులు, తల్లులు రాత్రి వేళల్లో చేతుల్లో మండుతున్న దివిటీలను పట్టుకుని వీధుల్లో పహారా (కాపలా) కాయడం ప్రారంభించారు. మద్యం అమ్మేవారిని, తాగే వారిని పట్టుకుని సామాజికంగా శిక్షించే వారు. దీనినే 'నిషా బందీస్' ఉద్యమం అని కూడా పిలిచేవారు. ఏదైనా ఒక గ్రామంలో లేదా న గరంలో సమస్య వస్తే, మీరా పైబీస్ మహిళలు పెద్ద ఎత్తున గుమిగూడి ఇనుప స్తంభాలను లేదా రాళ్లను కొడుతూ పెద్ద శబ్దాలు చేస్తారు. ఆ శబ్దం వినగానే చుట్టుపక్కల ఉన్న మహిళలందరూ క్షణాల్లో రోడ్లపైకి వచ్చేలా వారి మధ్య ఒక బలమైన సామాజిక బంధం ఉంది. మణిపూర్లో మైతేయ్,కుకీ తెగల మధ్య జరిగిన తీవ్రమైన జాతి ఘర్షణల సమయంలోనూ మీరా పైబీస్ వార్తల్లో నిలిచారు. తమ తెగకు చెందిన ప్రజలను, యువకులను రక్షించుకోవడానికి వీరు భద్రతా దళాల వాహనాలను అడ్డుకోవడం, రహ దారులను దిగ్బంధించడం వంటి చర్యలు చేపట్టారు. అయితే, ఈ ఘర్షణల సమయంలో వీరి పాత్రపై కొన్ని వివాదాలు మరియు భిన్నమైన అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# సింగరేణి సంస్థను బతికించుకునుడే లక్ష్యం



రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రాంతానికి సింగరేణి సిరుల గని అని, అలాంటి సింగరేణి ని 15 ప్రాంతాలలో కుంభకోణంగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, రెండున్నర ఏండ్లుగా సింగరేణిని ఎటీఎంగా వాడుకుంటూ సింగరేణిని ఆగం చేస్తున్నారని మాజీ మంత్రి,బారాస ఎంఎల్ఎ తన్నీర్ హరీశ్ రావు విమర్శించాడు. సింగరేణి పరిరక్షణ సదస్సును క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎన్‌ఆర్ గార్డెన్లో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నిర్వహించగా సదస్సుకు ముఖ్య అతిథులుగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణిని కాపాడలనే ఉద్దేశంతో సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలను 6 నెలలుగా కష్టపడి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి కార్మికవర్గం ముందు సింగరేణిలో కాంగ్రెస్ భాగోతాన్ని బయట పెట్టేందుకే రావడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ముఖ్య మంత్రి సింగరేణిలో మెడికల్ బోర్డులు పెట్టి 16 వేల మందికి కారుణ్య నియమాకాలు చేపట్టడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వక పోగా ఇచ్చిన ఉద్యోగాలపై విచారణ అంటూ కార్మిక వర్గాన్ని బెంబేలెత్తించే విధానాలకు పాల్పడు తుందని, కార్మికులకు గుండె ఆపరేషన్ జరిగినా సరే అండర్ గ్రౌండ్ లో దిగి విధులు నిర్వహించాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. హార్ట్ ఆపరేషన్ అయిన వ్యక్తి బొగ్గు బాయిలో ఎలా పనిచేస్తారో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సింగరేణి అధికారులు సమాధానం ఇవ్వాలని అన్నారు. రామగుండంలో బిఆర్ఎస్ ఇచ్చిన షాక్ కు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు వచ్చి 335 మందికి ఉద్యోగ పత్రాలు అందించడం జరిగిందన్నారు.బిఆర్ఎస్ ఉన్న సమయంలో సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సైట్ విజిట్ సర్టిఫికెట్ ప్రవేశపెట్టి అనుకున్న వారికి అందలం ఎక్కించేందుకు ముఖ్యమంత్రి పన్నాగం పన్నారని అందులో భాగంగానే ముఖ్యమంత్రి భావమరిది సృజన్ రెడ్డికి 13 శాతం ఎక్సెస్ తో గని ని అప్పగించడం జరిగిందని తెలిపారు. సింగరేణి పై తాను తప్పులు చెప్పినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, నిజమైతే టెండర్లు రద్దు చేస్తారా.. అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు హరీశ్ రావు సవాల్ విసిరారు. సింగరేణిలో బొగ్గు సరఫరా జరగక ర్యాంక్ సైతం దిగజారిపోయిందని విమర్శించారు. మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలలో బొగ్గు నిల్వలు ఉన్నాయని సింగరేణి అధికారులు, ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారని, బొగ్గు నిల్వలు ఉన్న ప్రదేశానికి బారాసా నేతలు వెళితే వెళ్ళనివ్వడం లేదని ఆరోపించారు. అసలు సింగరేణిలో బొగ్గు నిలువలు లేవని స్పష్టం చేశారు. బొగ్గు నిల్వలు ఉంటే థర్మల్ పవర్ ప్లాంట్ లు ఎందుకు మూతపడుతున్నాయో తెలుపాలని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. డీజిల్ స్కామ్, సోలార్ పవర్ టెండర్లలో స్కాం, జైపూర్ పవర్ స్కాం, సైట్ విచిత్ర సర్టిఫికెట్ నిబంధనతో మోసం,టెండర్ విధానం మార్చి కోట్లు కొల్లగొట్టే ప్లాన్ ఇలా సింగరేణి సంస్థను కుంభకోణాల సంస్థగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగదార్చిందని, ఇక చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో ఇంత కుంభకోణం జరుగుతున్న సరే అధికారంలో ఉన్న ఏఐటియుసి యూనియన్ మాత్రం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. సింగరేణి లో రాబోయేది టీబీజీకేఎస్ యూనియనే అని, సింగరేణి సంస్థ బతకాలంటే బొగ్గు బావుల్లో మన యూనియన్ జెండా ఎగరాలని సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆస్పవర్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, కోనప్ప, చిన్నయ్య, టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, యూనియన్ నాయకులు మేడిపల్లి సంపత్, బడికల సంపత్, సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు కంబగౌని సుదర్శన్ గౌడ్,మాజీ సిడిసి చైర్మన్ అత్తి సరోజ, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఖానాపూర్ ఇన్చార్జి జాన్సన్ నాయక్ , టిబిజికేస్ యూనియన్ నాయకులు, కార్మికులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బారాస నేతలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



- డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించింది కేసీఆర్ ప్రభుత్వమే...
- కాంగ్రెస్ పాలనలో సింగరేణి కుంభకోణాల గని....
- 6 నెలలుగా ఆధారాలు సేకరించి ఆరోపిస్తున్నా...
- సైట్ విజిట్ సర్టిఫికెట్ ఎక్సెస్ కు సీఎం బావమరిదికి గని...
- ఆధారాలు తప్పు అని నిరూపిస్తే... రాజీనామా చేస్తా...
- ఆధారాలు నిజమైతే టెండర్లు రద్దు చేస్తారా...?
- భట్టి విక్రమార్క కు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్..
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్మికవర్గానికి వివరాలు తెలిపిన తన్నీరు హరీష్ రావు

# భూపోరాటం రణరంగం!

## కవిత అరెస్ట్‌తో బోడుప్పల్‌లో ఉద్రిక్తత



హైదరాబాద్, నేటిధాత్రి:
బోడుప్పల్‌లో తెలంగాణ రక్షణ సేన చేపట్టిన భూపోరాటం గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించగా, టీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా భూపోరాటంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. తనను బండరాళ్లపై పడేసి, పోలీసు వాహనం డోర్‌కు గుద్దుతూ అమానుషంగా అరెస్ట్ చేశారని కవిత ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసుల అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

అరెస్ట్ సందర్భంగా ఉద్యమకారులు, పార్టీ నాయకులు, మహిళలు, జర్నలిస్టులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారని టీఆర్ఎస్ ఆరోపించింది. వందలాది మందిని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిపింది. బొల్లారం పోలీస్ స్టేషన్ ఎదుట టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ధర్నాకు దిగడంతో అక్కడ కూడా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

భూపోరాటం జరిగిన హెచ్ఎండీఏ భూములకు "తెలంగాణ ఉద్యమకారుల రక్షణ కాలనీ"గా పేరు పెట్టిన కవిత, అక్కడ బొడ్రాయి ప్రతిష్ఠించి బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల స్థలం, గుర్తింపు కార్డులు, పెన్షన్లు, అమరవీరుల కుటుంబాలకు సహాయం వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత, "ఉద్యమకారుల నెత్తురు చిందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచే కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మహిళలను ఈడ్చుకెళ్లి అరెస్ట్ చేయాలని ఏ పోలీస్ మ్యాన్యువల్‌లో ఉందో సీఎం, డీజీపీ, మహిళా మంత్రులు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు.

రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు నిర్బంధాలు, భారీ పోలీసు బందోబస్తు, రాకపోకలపై ఆంక్షలు ఉన్నప్పటికీ వేలాది మంది ఉద్యమకారులు బోడుప్పల్‌కు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని టీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు, శాంతిభద్రతల దృష్ట్యా చర్యలు తీసుకున్నట్లు పోలీసులు పేర్కొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

భూపోరాటం, కవిత అరెస్ట్, లాఠీచార్జ్ ఘటనలతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తుండగా, ఈ ఘటనపై రాజకీయ దుమారం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999